# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 136 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శనివారం - 31 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## తలవంచి క్షమాపణలు చెబుతున్నా.. మోదీ




- "మాకు ఛత్రపతి శివాజీ అంటే కేవలం ఒక పేరు కాదు, దైవం.
- కోర్టులకు వెళ్లేందుకు, పోరాడేందుకే సిద్ధంగా ఉంటారు"
- నేవీ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహం ఆగస్టు 26న కూప్పకూలింది.

## కొత్త మద్యం విధానాన్ని ఖరారు




గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ రద్దు చేసింది.

మద్యం ధరలు కూడా కర్ణాటక, తెలంగాణతో సమానంగా ఉండేటట్లు చూస్తారు.

ఏపీలో గత ఐదు సంవత్సరాల నుంచి అభాసుపాలైన మద్యం విధానాన్ని తిరిగి గాడిలో పెట్టాలని చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల జోరు

దేశవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 51 రైళ్లు పట్టాలెక్కాయి.

సాధారణ రైళ్లల్లో ఇప్పటి వరకు లేని కొన్ని ప్రత్యేకతలు, వేగం..



# స్మగ్లర్లు అడవుల్లో అడుగుపెడితే..
# అదే వారికి చివరి రోజు
## ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరిక

అమరావతి : ఏపీలో అడవులు నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని స్మగ్లర్లను ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అడవుల్లో అడుగుపెడితే అదే వారికి చివరిరోజు అవుతుంది. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వన మహోత్సవం కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం మంగళగిరిలోని ఎకో పార్కులో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి మొక్కలు నాటారు. ఇకపై స్మగ్లర్ల ఆటలు సాగనివ్వమని వెల్లడించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నదులు, చెరువులు, కొండలు ధ్వంసానికి గురయ్యాయని ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులంతా గ్రహించాలని సూచించారు. మొక్కలు పెంచుతాం.. చెట్లు కొట్టనివ్వం .. ఇదే మా విధానమని ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెరగాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా తీసుకెళ్తామని, భవిష్యత్‌లో విద్యుదుత్పత్తిలో కాలుష్యం ఉండబోదని తెలిపారు. పర్యావరణ సమతుల్యం కోసం అందరూ పాటుపడాలని , జీవ వైవిధ్యానికి మన రాష్ట్రం చిరునామా కావాలని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ వన



మహోత్సవంలో కోటి మొక్కలు నాటుతామని, చెట్టు పెంచడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా అక్కడ మొక్కలు పెంచాలని కోరారు. కోనసీమలో కొబ్బరి చెట్టును పెద్దకొడుకుగా చూసుకుంటారని అన్నారు.




## చంద్రబాబు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి 30ఏళ్లు..

చంద్రబాబు సాధించిన ఘనతలు చాలా గొప్పవి అని వెల్లడించారు.


నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు అని మంత్రి టీజీ భరత్ అన్నారు.

చంద్రబాబు నేటి తరానికి దార్శనీయులని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

చంద్రబాబుకు, జగన్‌కు చాలా తేడా ఉందని తెలిపారు.

అమరావతి, ఆగస్టు 30: పోరాట యోధుడు , నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు అని మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రం కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు మొదటి సారి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసి

## ఇంజనీరింగ్ కాలేజ్ ఘటనపై కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడిన సీఎం




- విద్యార్థినుల ఆందోళనను, ఆవేదనను పరిగణలోకి తీసుకుని పటిష్ట దర్యాప్తు
- కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి విచారణ
- నేరం రుజువైతే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
- స్టూడెంట్స్ ఎవరూ అధైర్య పడవద్దని, తల్లిదండ్రులు కూడా ఆందోళన మిగతా..2లో

## ఆందోళన విరమించిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ విద్యార్థినిలు




- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో దిగిన మంత్రి కొల్లు రవీంద్ర,
- కాలేజీలోని బాలికల హాస్టల్లో వాష్ రూమ్స్‌లో సీక్రెట్ కెమెరాలు
- ఎస్పీ ప్రకటనతో విద్యార్థినులు తమ ఆందోళనను విరమించారు
- ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు.

## యాదగిరిగుట్ట అభివృద్ధిపై
# సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి
- ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం
- స్పీడ్ ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి స్టేటస్ రిపోర్టు




హైదరాబాద్: యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనులకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. భక్తులకు సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన చర్యలపై

## సుప్రీం ప్రశ్నలకు జవాబు లేని ఈడీ




- ఆమె ఒక సాధారణ మహిళ అయినట్టయితే ఇదంతా ఎవరి దృష్టి
- ప్రతి చిన్న అంశం గురించి ప్రజలు చాలా చర్చించుకున్నారు.

ఢిల్లీ మద్యం పాలసీ కేసు విషయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ప్రమేయం ఉందనే ఆరోపణలకు సంబంధించి మొదటినుంచీ అర్థం కాని విషయాలు కొన్నున్నాయి. ఆమె ఒక సాధారణ మహిళ అయినట్టయితే

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున
# ఖర్గేకు కేటీఆర్ లేఖ..

- విపక్ష పార్టీలకు చెందిన నేతలను దెబ్బతీసేందుకేనని బీఆర్ఎస్
- తెలంగాణ రాజకీయాల్లో 'హైడ్రా కూల్చివేతలు'
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లేఖ రాశారు.
- 'ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది.



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో 'హైడ్రా కూల్చివేతలు' ప్రకంపనలు రేపుతున్న విషయం తెలిసిందే. విపక్ష పార్టీలకు చెందిన నేతలను దెబ్బతీసేందుకేనని బీఆర్ఎస్ సహా ఇతర పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లేఖ రాశారు. దయచేసి తెలంగాణను మరో బుల్‌డోజర్

## నా లేఖలు బదులివ్వలేదు..
### మోదీకి మరో లేఖ రాసిన దీదీ



- మోదీ కి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రెండో లేఖ
- రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నడుస్తాయని మమత తన లేఖలో ప్రధాని దృష్టికి తెచ్చారు.
- ఆగస్టు 22న తాను రాసిన లేఖకు మీ నుంచి సమాధానం రాలేదు"

## మరో కోవిడ్ ముప్పుకి
# భారత్ సిద్ధంగా ఉండాలి..

అమెరికాతో పాటు దక్షిణ కొరియాల్లో కేసులు పెరుగుతున్న నేపథ్యం

దక్షిణ కొరియాలో కూడా గణనీయంగా కేసులు నమోదవుతున్నాయి.



ఇతర దేశాల మాదిరిగానే భారత్‌లో పరిస్థితి తీవ్రంగా

ఢిల్లీ: భారత్ మరో కోవిడ్ వ్యాప్తికి సిద్ధంగా ఉండాలని యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్(సీడీసీ) నిపుణుడు శుక్రవారం హెచ్చరించారు. అమెరికాతో పాటు దక్షిణ కొరియాల్లో కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరికలు వచ్చాయి. సీడీసీ అంచనాల ప్రకారం.. యూఎస్‌లో దేశంలోని 25 రాష్ట్రాల్లో కోవిడ్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్నాయి. దక్షిణ కొరియాలో కూడా గణనీయంగా కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) తాజా గణాంకాల ప్రకారం.. జూన్ 24 మరియు జూలై 21 మధ్య 85 దేశాల్లో ప్రతీ వారం సగటున 17,358 కోవిడ్ నమూనాలను పరీక్షించారు. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం భారత్‌లో కూడా 908 కొత్త కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జూన్-జూలై మధ్య రెండు మరణాలు సంభవించాయి. ఇతర దేశాల మాదిరిగానే భారత్‌లో పరిస్థితి తీవ్రంగా లేనప్పటికీ మనం దీనికి సిద్ధంగా ఉండాలని నోయిడాలోని శివ్ నాడార్ యూనివర్సిటీ వైరాలజిస్ట్ ప్రొఫెసర్ దీపక్ సెహగల్ చెప్పారు. మిగతా..2లో

## ఇంజనీరింగ్ కాలేజ్ ఘటనపై
# కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడిన సీఎం
మొదటి పేజి తరువాయి

కృష్ణా జిల్లా గడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్‌లో రహస్య కెమెరాలు పెట్టారనే అంశంపై జరుగుతున్న విచారణను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం ఘటన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికారులను, మంత్రి కొల్లు రవీంద్రను, జిల్లా ఎమ్మెల్యేలను కళాశాలకు వెళ్ళాలని ఆదేశించిన ముఖ్యమంత్రి.. ఉదయం నుంచి అక్కడ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి విచారణ సాగుతున్న విధానంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆందోళనను, ఆవేదనను పరిగణలోకి తీసుకుని పటిష్ట దర్యాప్తు జరపాలని ఆదేశించారు. రహస్య కెమెరాల ద్వారా వీడియోల చిత్రీకరణ జరిగిందన్న విషయంలో.. నేరం రుజువైతే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఇంట్లో ఆడబిడ్డలకు కష్టం వస్తే ఎలా స్పందిస్తామో.. అంతే సీరియస్ గా స్పందించి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఆందోళనలో ఉన్న వారికి ఒక భరోసా కల్పించాలని సిఎం ఆదేశించారు. విద్యార్థుల ఫిర్యాదును యాజమాన్యం నిర్లక్ష్యం చేసిందనే ఆరోపణపైనా విచారణ జరపాలన్నారు. కాలేజ్ యాజమాన్యం, అధికారుల అలసత్వం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినుల వద్ద ఆధారాలు ఉంటే.. నేరుగా తనకే పంపాలని ఆయన కోరారు. స్టూడెంట్స్ ఎవరూ అధైర్య పడవద్దని, తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆడబిడ్డల పట్ల తప్పుగా ప్రవర్తించారని తేలితే కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి మూడు గంటలకు ఒక సారి తనకు ఘటనపై రిపోర్ట్ చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. వ్యవహారంపై ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు.

# తలవంచి క్షమాపణలు చెబుతున్నా.. మోదీ
మొదటి పేజి తరువాయి

ముంబై: మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్షమాపణలు తెలిపారు. ఛత్రపతి మహారాజ్‌ను తమ దైవంగా భావించే వారు ఈ ఘటనతో తీవ్ర ఆవేదనకు గురయ్యారని, వారికి తలవంచి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. దైవం కంటే ఏదీ గొప్పది లేదని తెలిపారు. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా మాల్వాన్‌లో శుక్రవారం పర్యటించిన సందర్భంగా మోదీ మాట్లాడుతూ, క్షమాపణలు చెప్పే నైజం విపక్షాలకు లేకున్నా తాను మాత్రం శివాజీ విగ్రహం కూలిపోయిన ఘటనపై క్షమాపణలు తెలియజేస్తున్నానని అన్నారు. సింధ్‌దుర్గ్ జిల్లాలో గత ఏడాది డిసెంబర్‌లో నేవీ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహం ఆగస్టు 26న కూప్పకూలింది. దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పించడంతో పాటు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనామాకు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలో మోదీ శుక్రవారం పర్యటించారు. "మాకు ఛత్రపతి శివాజీ అంటే కేవలం ఒక పేరు కాదు, దైవం. మా దైవానికి తలవంచి క్షమాపణ చెప్పుకుంటున్నాను. మాకు భిన్నమైన విలువలు ఉన్నాయి. ఈ గడ్డలో లో పుట్టిన భరతమాత పుత్రుడు వీర సావార్కర్‌ను నిరంతరం అవమానించే కొందరి వ్యక్తుల తరహాలో మేము ఉండం. వాళ్లు క్షమాపణలు చెప్పేందుకు సిద్ధంగా లేరు. కోర్టులకు వెళ్లేందుకు, పోరాడేందుకే సిద్ధంగా ఉంటారు" అని విపక్షాల తీరును మోదీ ఎండగట్టారు.

# కొత్త మద్యం విధానాన్ని ఖరారు
మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ రద్దు చేసింది. 2019 ఎన్నికలకు ముందు ఏపీలో మద్యానికి సంబంధించి ఏ తరహా విధానం ఉందో దాన్నే అమలు చేయబోతున్నారు. ఉత్తరప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోని మద్యం విధానాలను పరిశీలించిన తర్వాత తెలంగాణ విధానమే ఏపీకి అనువుగా ఉంటుందని అధికారులు తేల్చారు. దీంతో రిటైల్ వ్యాపారాన్ని తిరిగి ప్రయివేటు వ్యక్తులకే అప్పగించబోతున్నారు. తెలంగాణలో అమలవుతున్న విధానంలో కొన్ని మార్పులు చేసి ఇక్కడ ప్రవేశపెట్టబోతున్నారు. దుకాణాలను కేటాయించేందుకు ఒక వ్యక్తి నుంచి ఎన్ని లైసెన్స్ లైనా తీసుకోనున్నారు. ప్రతి దరఖాస్తుకు రూ.2 లక్షల నాన్ రిఫండబుల్ రుసుము విధిస్తారు. మద్యం ధరలు కూడా కర్ణాటక, తెలంగాణతో సమానంగా ఉండేటట్లు చూస్తారు. నూతన మద్యం విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర సభ్యులుగా ఉంటారు. అధ్యయనానికి సంబంధించిన నివేదికలను, ఎక్సైజ్ శాఖ అధికారులు చేసిన ప్రతిపాదనలను పరిశీలించి ఉపసంఘం ఓ నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రికి పంపిస్తుంది. అంతకుముందు ధరలపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయిన వారం పదిరోజుల్లో కొత్త మద్యం విధానాన్ని ఖరారు చేస్తారు. వచ్చేనెల ఐదోతేదీ నుంచి ఎక్సైజ్ శాఖలో బదిలీలు చేపట్టబోతున్నారు. తర్వాత దరఖాస్తుల స్వీకరణ, లైసెన్స్ ల కేటాయింపు తదితర ప్రక్రియను పూర్తిచేసి అక్టోబరు ఒకటి నుంచి నూతన మద్యం విధానం అందుబాటులోకి తెస్తారు.

# నా లేఖలు బదులివ్వలేదు..
మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ: కోల్‌కతాలోని జూనియన్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగానే కాకుండా, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రెండో లేఖ రాశారు. అత్యాచార, అత్యాచార-హత్య ఘటనలకు పాల్పడేవారిని శిక్షించేందుకు కఠిన చట్టం తీసుకురావాలని, నిర్దిష్ట కాలపరిమితితో కేసులు పరిష్కరించేలా చట్టం ఉండాలని మరోసారి తన లేఖలో కోరారు. "అత్యంత సున్నితమైన ఈ అంశంపై ఆగస్టు 22న తాను రాసిన లేఖకు మీ నుంచి సమాధానం రాలేదు" అని మోదీకి రాసిన లేఖలో ఆమె పేర్కొన్నారు. అయితే, మహిళా సంక్షేమ శాఖ నుంచి సమాధానం వచ్చినప్పటికీ సమస్య తీవ్రత దృష్ట్యా ఆ సమాధానం సరిపోదని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రత్యేక కోర్టులను ఆమోదించిందని, రాష్ట్ర వ్యాప్తంగా 88 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యే కోర్టులు, 62 పోక్సో కోర్టులు ఉన్నాయని, ఇవన్నీ పూర్తి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నడుస్తాయని మమత తన లేఖలో ప్రధాని దృష్టికి తెచ్చారు. 'కేసుల మానిటరింగ్, డిస్పోజల్ అనేది పూర్తిగా కోర్టుల చేతుల్లో ఉండాలి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, రిటైర్డ్ జ్యూడిషయల్ అధికారులను మాత్రమే ఎఫ్‌టీఎస్‌సీలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా నియమించాలి. అయితే, అయితే కేసుల సెక్యూరిటీ దృష్ట్యా శాశ్వత జ్యుడిషియల్ అధికారులు అవసరమని హైకోర్టు అభిప్రాయపడుతోంది. దీనిపై భారత ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ దృష్ట్యా మీరు చొరవ తీసుకోవడం తప్పనిసరి" అని మమతా బెనర్జీ తన తాజా లేఖలో పేర్కొన్నారు.

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో గవర్నర్ కీలక భేటీ.. బెంగాల్‌పై నివేదిక

పశ్చిమబెంగాల్‌లో హెల్ప్‌లైన్ నంబర్లు 112, 1098 సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని, దీనికి అదనంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కూడా విస్తృతంగా వినియోగంలో ఉందని మమత ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అత్యాచార, అత్యాచార-హత్య ఘటనలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించేందుకు చట్టం తీసుకురావాలని, నిర్దిష్ట కాలపరిమితితో కేసులు పరిష్కరించేలా చట్టం ఉండాలని ప్రధానికి సూచించారు. సమాజ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల జోరు
మొదటి పేజి తరువాయి




ఢిల్లీ: దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల జోరు రోజురోజుకూ పెరుగుతోంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ సెమీ హైస్పీడ్ రైలు సర్వీసులను కేంద్ర ప్రభుత్వం ప్రయాణికులకు మరింత చేరువ చేస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 51 రైళ్లు పట్టాలెక్కాయి. అవి వేర్వేరు రాష్ట్రాలు/నగరాల మధ్య పరుగులు పెడుతున్నాయి. సాధారణ రైళ్లల్లో ఇప్పటి వరకు లేని కొన్ని ప్రత్యేకతలు, వేగం.. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఉండటంవల్ల వాటికి డిమాండ్ పెరుగుతోంది. ఆక్యుపెన్సీ రేషియో భారీగా ఉంటోంది. సాధారణ రైళ్లతో పోల్చుకుంటే టికెట్ ధర అధికమే అయినప్పటికీ త్వరితగతిన గమ్యస్థానాలకు చేరడానికి ప్రయాణికులు వందే భారత్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగా మరో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలెక్కబోతున్నాయి. అందులో చెన్నై-ఎగ్మూర్ నుంచి నాగర్ కోయిల్ మధ్య రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్ ఒకటి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ రూపంలో ఈ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. చెన్నై ఎగ్మూర్-నాగర్ కోయిల్ మధ్య దూరం 724 కిలో మీటర్లు. ఈ దూరాన్ని వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తొమ్మిది గంటల వ్యవధిలో చేరుకుంటుంది. ఈ రైలుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇదివరకే రైల్వే అధికారులు విడుదల చేశారు. తెల్లవారు జామున 5 గంటలకు ఎగ్మూర్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్.. 5:23 నిమిషాలకు తాంబరం చేరుకుంటుంది. విల్లుపురం- 6:52, తిరుచ్చి- ఉదయం 8:55, దిండిగల్- 9:53, మధురై- 10:38, కోవిల్‌పట్టి- 11:35, తిరునెల్వేలి- మధ్యాహ్నం 12:30, నాగర్ కోయిల్- 1:50 నిమిషాలకు చేరుకుంటుంది. అదే రోజు మధ్యాహ్నం 2: 20 నిమిషాలకు మళ్లీ ఎగ్మూర్‌కు తిరుగుముఖం పడుతుందీ రైలు. తిరునెల్వేలి- 3:18, కోవిల్‌పట్టి- 3:58, మధురై- సాయంత్రం 5:03, దిండిగల్- 5:48, తిరుచ్చి- 6:45, విల్లుపురం- రాత్రి: 8:53, తాంబరం-10:28, ఎగ్మూర్- 11 గంటలకు చేరుకుంటుంది. ఈ రైలుతోపాటే మధురై- బెంగళూరు కంటోన్మెంట్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోదీ ప్రారంభిస్తారు. మంగళవారం మినహా మిగిలిన అన్ని రోజులు తెల్లవారు జామున 5: 15 నిమిషాలకు మధురై నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం ఒంటిగంటకు బెంగళూరు కంటోన్మెంట్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 1:30 నిమిషాలకు బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి రాత్రి 9:45 నిమిషాలకు మధురై చేరుకుంటుంది. దిండిగల్, తిరుచ్చి, కరూర్, నమక్కల్, సేలం, కృష్ణరాజపురం మీదుగా ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది.

# సుప్రీం ప్రశ్నలకు జవాబు లేని ఈడీ
మొదటి పేజి తరువాయి

ఇదంతా ఎవరి దృష్టినీ ఆకర్షించేది కాదు. కానీ, తను ప్రముఖురాలు గనుక తొలిరోజు నుంచే ఈ కేసు రెండు తెలుగు రాష్ట్రాలలో విపరీతమైన ప్రచారం పొందింది. ప్రతి చిన్న అంశం గురించి ప్రజలు చాలా చర్చించుకున్నారు. ఆ తొలి దశలోనే ప్రజలకు కొట్టవచ్చినట్లు కనిపించి, ఆశ్చర్యకరంగా తోచిన విషయాలు కొన్నున్నాయి. కవిత పేరును అభియోగ పత్రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మొదటిసారి పేర్కొన్నది 2022 నవంబర్ 26వ తేదీన. కానీ అంతకు సుమారు నాలుగు నెలల ముందునుంచే కొన్ని పరిణామాలు కనిపించసాగాయి. కేసులో కవిత ప్రమేయం ఉందని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆగస్టు నుంచే ఆరోపించటం మొదలుపెట్టారు. కొన్ని ఆందోళనలు కూడా చేశారు. తెలంగాణపైన, కేసీఆర్ కుటుంబంపైన మొదటినుంచి కక్షగట్టిన ఒక కోస్తా పత్రిక, అదే ధోరణిలో పదే పదే చెప్పుడు వార్తలు రాస్తూ పోయింది. వాటిని ఇంగ్లీషులో ప్లాంటెడ్ స్టోరీస్ అంటారు. కవిత అరెస్టు, తనకు జైలు శిక్ష తప్పవని కూడా ఆ పార్టీలతో పాటు ఆ పత్రిక ప్రకటించింది. ఇందులో ముఖ్యంగా గమనించవలసిందేమంటే, కవిత అరెస్టు మాట అట్లుంచి ఆమె పేరును కనీసం అభియోగ పత్రంలో ప్రస్తావించటమైనా తర్వాత నాలుగు మాసాలకు గాని జరగలేదు. ఆ తర్వాత ప్రాథమిక విచారణ అయినా మరొక నెల గడిచిన తర్వాత జరిగింది. అటువంటప్పుడు నాలుగు నెలల ముందే బీజేపీ, కాంగ్రెస్‌లకు, సదరు కోస్తా పత్రికకు ఈ విషయాలు ఏ విధంగా తెలిశాయన్నది రెండు రాష్ట్రాల ప్రజలు అనేకులు అంతుబట్టక ఆశ్చర్యపోయారు. ఒకవైపు ఇదంతా అంతకాలం పాటు జరుగుతుండగా కేంద్ర ఏజెన్సీ అయిన ఈడీ అధికారులు అవునని గాని, కాదని గాని ఏమీ మాట్లాడకపోవటాన్ని కూడా పలువురు గమనించారు. దీనంతటిని బట్టి కొన్ని అనుమానాలు ఆ తొలి దశలోనే బలంగా కలిగాయి. బీజేపీ, కాంగ్రెస్‌లు తెలంగాణలో తమకు సవాలుగా నిలిచిన టీఆర్ఎస్‌ను దెబ్బకొట్టదలిచాయి. సదరు కోస్తా పత్రిక లక్ష్యం కూడా అదే అయింది. అప్పటినుంచి అసెంబ్లీ ఎన్నికలకు తగిన సమయం ఉన్నందున బీఆర్ఎస్‌పై దాడికి ఇదొక మంచి ఆయుధం అవుతుంది. ఆ విధంగా ఆ పథకం అమలు మొదలైంది. కవిత బెయిల్ దరఖాస్తు ఆగస్టు 27న సుప్రీంకోర్టు ఎదుట విచారణకు వచ్చినప్పుడు, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ఇరువురూ వేసిన అనేక సూటి ప్రశ్నలకు ఈడీ, సీబీఐ న్యాయవాదులు జవాబులు చెప్పలేకపోయారు. కొన్నింటికి డొంక తిరుగుడు సమాధానాలిచ్చారు. తరచూ తడబడ్డారు. ఒక్కోసారి తాము చేసిన వాదనలను ఇంకొకసారి తామే ఖండించుకున్నారు. ఈ విధమైన ధోరణికి న్యాయమూర్తుల చేత చీవాట్లు కూడా తిన్నారు. ఇదంతా జాతీయ మీడియా గమనించింది. వ్యాఖ్యానించింది. ఇంతకూ అనవచ్చేదేమంటే, కవిత పేరును ఈడీ వారు 2022 నవంబర్ 26న పేర్కొనటానికి నాలుగు నెలల ముందు నుంచే బీజేపీ, కాంగ్రెస్ వారు, సదరు కోస్తా పత్రిక ఆ విషయం మాట్లాడటానికి 'సమాచారం' ఎక్కడినుంచి వచ్చిందనే ప్రశ్నపై ఆ ముగ్గురిని కోర్టులో నిలదీయగలిగి ఉంటే కొన్ని రహస్యాలు బయటికి వచ్చి ఉండేవన్నది ఆసక్తికరమైన మాట. అధికార యంత్రాంగంలో ఏమి జరుగుతున్నదో ఒక్కోసారి కొంతమేరకు మీడియాకు, అధికార పక్ష సన్నిహితులకు లీక్ అవుతుండటం సహజం. కానీ, ఈడీ, సీబీఐ, ఇంటెలిజెన్స్ వంటి సంస్థల నుంచి సర్వసాధారణంగా జరగదు. ఎప్పుడైనా కొద్దిగా లీక్ అయి వార్తలకు, రాజకీయ ప్రచారాలకు ఎక్కితే ఆ సంస్థ అధికారులు వెంటనే జాగ్రత్త పడతారు. అందుకు ఖండన ప్రకటనలు కూడా ఇస్తారు. ఒక జర్నలిస్టుగా స్వయంగా ఢిల్లీలో దీర్ఘకాలం పాటు పనిచేసిన నేను గమనించిన విషయాలివి. కవిత గురించిన వార్తల విషయమై ఇటువంటి బందోబస్తులేవీ ఏజెన్సీల వైపు నుంచి జరగకపోగా, ఆ వార్తలు ఏదో కొద్ది సార్లుగాక నెలల తరబడి సాగుతుండినా ఎటువంటి ఖండనలు గానీ, వివరణలు గాని, బందోబస్తు జాగ్రత్తలు గాని కన్పించలేదు. అది చాలదన్నట్టు మరింత వింతైన వార్తలు ఉరఫ్ లీకులు వస్తూపోయాయి. ఆ తీరునంతా గమనించినప్పుడు అనుమానాలు సహజంగానే బలపడుతూపోయాయి. ఢిల్లీ, పంజాబ్ ఆప్‌తో పాటు తెలంగాణలో బీఆర్ఎస్ ఒకవైపు బీజేపీకి, మరొకవైపు కాంగ్రెస్‌కు కొరకరాని కొయ్యలుగా మారాయి. ఆ ప్రచారానికి సాధనంగా ఉత్తరాదిన 'గోదీ మీడియా' (మోదీ పేరును మార్చి, ఆయన గోద్‌లో అనగా, ఒడిలో కూర్చున్న అని అర్థం) ఉండగా, తెలంగాణలో ఒక కోస్తా యాజమాన్య పత్రిక ఆ పాత్రను బాగానే పోషించింది. అందుకే అంటున్నది, ఈ 27న సుప్రీం కోర్టులో దర్యాప్తు ఏజెన్సీల న్యాయవాదుల తడబాట్లు వెల్లడించిన కథ సగం కాగా, ఈ ముగ్గురిని కూడా విచారించగలిగి ఉంటే కథ పూర్తయ్యేది. మద్యం కేసులోని నిజానిజాలను అంతిమంగా సుప్రీంకోర్టు తేల్చుతుంది. 493 మంది సాక్షులు, 57 మంది నిందితులు, 50 వేల పేజీల డాక్యుమెంట్లు, ఈడీ, సీబీఐ అనే రెండు ఏజెన్సీలు, రెండు చార్జిషీట్లు ఉండే ఈ కేసు ఇప్పట్లో తేలేది కాదని స్వయంగా న్యాయమూర్తులన్నారు. అయితే, ఇదంతా ఒక విధమైన నేరారోపణలకు సంబంధించినది. ఈ మొత్తం వ్యవహారంలో దీనితో నిమిత్తం కలిగిన రాజకీయ కోణం ఒకటున్నది. ఉన్నట్లు పైన చెప్పుకున్న విషయాలను గమనించినవారికి తేలికగా అర్థమవుతుంది. అందువల్ల, ఈ రెండు కోణాలకు సంబంధించిన వాస్తవాలు కూడా ప్రజల ముందుకు రావాలి. ఇంకా చెప్పాలంటే ఇందులో రాజకీయ కోణమన్నది మన ప్రజాస్వామ్యానికి, జాతీయ పార్టీలనే వాటి ధాష్టీకానికి, ఫెడరలిస్టు ప్రాంతీయ పార్టీల మనుగడకు సంబంధించినది అయినందున ఆ ప్రశ్న మౌలికమైనది. కేసులో నిజాలు ఉండి సంబంధిత వ్యక్తులకు శిక్షలు పడితే అది ఆ వ్యక్తులతో ముగిసిపోతుంది. కానీ, ఆప్, బీఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీలను, జేఎంఎం, డీఎంకే, తృణమూల్ వంటి ప్రాంతీయ శక్తులను బీజేపీ, కాంగ్రెస్ వంటి సెంట్రలిస్టు, యూనిటరిస్టు పార్టీలు తమ గోదీ మీడియా తోడ్పాటుతో ధ్వంసం చేయబూనితే అది ప్రజాస్వామ్యానికి, ఫెడరలిజానికి ప్రమాదకరంగా మారుతుంది. ప్రాంతీయ ప్రజలు, దేశ ప్రజలు గ్రహించవలసిన విషయమిది. కవిత కేసుకు సంబంధించి ఈ విధమైన పన్నుగడలు లేనిపక్షంలో, నేరారోపణ పత్రాలలో కనీసం తన పేరు అయినా ప్రస్తావనకు రాని, అసలెవరూ వినని, నాలుగు నెలల ముందు నుంచే గాని, చివరికి ఈ ఆగస్టు 27న 165 రోజులు గడిచి ఆమె బెయిల్‌పై బయటకు వచ్చిన వరకు గాని ఈ శక్తుల తీరు ఈ విధంగా ఉండేది కాదు. అంతేకాదు, విడుదల ఉత్తర్వులు వెలువడినప్పటి నుంచి 24 గంటల తర్వాత సైతం వారి మాటలు, వ్యాఖ్యలు ఎంత వికృతంగా ఉన్నాయో చూస్తూనే ఉన్నాము. దీనంతటిని బట్టి కూడా స్పష్టంగా అర్థమవుతున్నది ఇందులోని రాజకీయ కోణం ఏమిటో. అందువల్ల ఈ రెండు కోణాలను కలిపి చూసినట్లయితే తప్ప అసలు విషయం బోధపడదు. పైగా, నేర కోణపు ఆరోపణలను ప్రేరేపించిందే రాజకీయ కోణం అనే భావన విస్తృతంగా

# ఆందోళన విరమించిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ విద్యార్థినిలు
మొదటి పేజి తరువాయి

కృష్ణాజిల్లా, ఆగస్టు 30: గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినిలు ఆందోళనను విరమించారు. కళాశాల హాస్టల్ వాష్ రూమ్‌ల్లో హిడెన్ కెమెరాల ఘటన కలకలం రేపింది. తమ జీవితాలను నాశనం చేశారంటూ విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. ఒక విద్యార్థి, విద్యార్థినులు కలిసి కెమెరా అమర్చారని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో దిగిన మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే లు కుమార్ రాజా, వెంకట్రావు, కృష్ణప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రంగంలోకి దిగారు.

### హీరోయిన్ జిత్వానీ వ్యవహారంలో షాకింగ్ విషయం బయటపెట్టిన కింద స్థాయి అధికారులు

విద్యార్థినులతో మంత్రి కొల్లు రవీంద్ర పలు దఫాలుగా చర్చలు జరిపారు. మంగళవారం నాటికి విచారణ పూర్తి చేసి, బాధ్యులను శిక్షిస్తామని వారు హామీ ఇచ్చారు. ఎటువంటి వీడియోలు బయటకు రానీయకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. హాస్టల్‌లో విద్యార్దినులకు రక్షణగా మహిళా పోలీసు టీంను ఏర్పాటు చేశారు. మంత్రి రవీంద్ర హామీలకు అంగీకరించిన విద్యార్థినులు తమ ఆందోళనను విరమించారు. విచారణ పూర్తి అయ్యే వరకు తరగతులకు హాజరుకాకూడదని విద్యార్థినిలు నిర్ణయించారు.




### ఎస్పీ ప్రకటనపై...

కాగా... కాలేజీలోని బాలికల హాస్టల్‌లో వాష్ రూమ్స్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారంటూ విద్యార్థులు రాత్రి నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. పోలీసుల జోక్యంతో కాస్త సద్దుమణిగినా.. తిరిగి ఇవాళ ఉదయం ఆందోళన ప్రారంభమైంది. తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థులు నినాదాలు చేస్తున్నారు. వి వాంట్ జస్టిస్ అంటూ అంటూ ధర్నా చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు స్లోగన్స్ ఇస్తున్నారు. అయితే గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో సీసీ కెమెరాలు ఎక్కడా కనిపించలేదంటూ ఇవాళ ఉదయం జిల్లా ఎస్పీ ఒక ప్రకటన జారీ చేశారు. దీనిపై విద్యార్థులే కాకుండా ఉపాధ్యాయ సంఘాలు సైతం మండిపడుతున్నాయి. ఎస్పీ ప్రకటనతో విద్యార్థినులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేశారు. చివరకు మంత్రి కొల్లు రవీంద్ర ఇచ్చిన హామీతో విద్యార్థినులు ఆందోళనను విరమించారు. మరోవైపు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తునకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూడా స్పందిస్తూ... తీవ్రంగా ఖండించారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దని.. అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాము గురువారం రాత్రి కళాశాలలో జరిగి పరిణామాలపై తాజాగా స్పందించారు.

# కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కేటీఆర్ లేఖ..
మొదటి పేజి తరువాయి

రాజ్యంగా మారకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని లేఖలో కేటీఆర్ కోరారు.

### లేఖలో ఏముందంటే?

ప్రియమైన మల్లికార్జున ఖర్గే గారూ.. మీరు చెప్పినట్లుగా ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం. తెలంగాణాలో చట్టం, న్యాయవ్యవస్థ పట్ల తీవ్ర ధిక్కారం జరుగుతోంది. మహబూబ్‌నగర్ పట్టణంలో 75 పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారు. నిన్న అక్రమంగా కూల్చివేసిన నిరుపేదల్లో 25 కుటుంబాల్లో శారీరక వికలాంగులు కూడా ఉన్నారు. ఆమోదయోగ్యమైన పద్ధతులు పాటించకుండా, విధి విధానాలు లేకుండా అమలు చేసే చట్టం చట్టమే కాదు. అడ్డగోలుగా నిరుపేదలపైకి బుల్డోజర్ నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్యాంగ మార్చకుండా ఆదేశాలు ఇవ్వండి" అంటూ మల్లికార్జున ఖర్గేకి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

### 9 నెలలుగా విద్యాశాఖకు మంత్రి లేడు: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

గత 9 నెలలుగా తెలంగాణాలో విద్యాశాఖకు మంత్రి లేడని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం ఎప్పుడైనా సమీక్షా చేశారా అని ఆయన ప్రశ్నించారు. విద్యా శాఖపై సీఎంకి కనీస అవగాహనా లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. "ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. విద్యార్థులకు యూనిఫామ్స్ లేవు. చలికాలం వస్తోంది ఉలన్ రగ్గులు లేవు. బూట్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదు. రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోంది. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు ఫీజులు కట్టడంలేదని మెమోలు ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వ గురుకులాల్లో పేద విద్యార్థులు ఎంబీబీస్, ఐఐటీలు సాధించాలని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు ఏర్పాటు చేశారు. ఇపుడు వాటిని ఎత్తి వేసే కుట్ర జరుగుతోంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గెస్ట్ ఫ్యాకల్టీకి 4 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. వాళ్లు ఉద్యోగాలు మానేసేలా ప్రభుత్వం కుట్రపన్నుతోంది. పేద విద్యార్థులంటే ఎందుకు కోపం రేవంత్ రెడ్డీ?. వెంటనే గురుకుల కాలేజీల గెస్ట్ ఫ్యాకల్టీకి జీతాలు చెల్లించాలి. స్పోర్ట్స్ స్కూళ్లలో కూడా అధ్యాపకుల జీతాలు చెల్లించాలి. విద్యా భరోసా కింద ఒక్కో విద్యార్థికి రూ.5 లక్షలు ఇస్తామన్నారు. ఒక్క పైసా అయినా విడుదల చేశారా?" అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# చంద్రబాబు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి 30ఏళ్లు..

30 ఏళ్లు అవుతోందని తెలిపారు. చంద్రబాబు ఐడియాలజీతో ఆయనను సీఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పిలిచేవాళ్లన్నారు. చంద్రబాబు విధానాలను అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. కొత్త విధానాలను అమలు కావాలంటే బాబు నిర్ణయంతోనే అవుతుందన్నారు. చంద్రబాబు నేటి తరానికి దార్శనీయులని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. అత్యధిక కాలం సీఎంగా రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు కష్టపడ్డారని... కష్టపడుతునే ఉన్నారని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. చంద్రబాబుకు, జగన్‌కు చాలా తేడా ఉందని తెలిపారు. తప్పు చేసిన వారిపై కూటమి ప్రభుత్వం కచ్చితంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్దే చంద్రబాబు ధ్యేయమన్నారు. చంద్రబాబు సాధించిన ఘనతలు చాలా గొప్పవి అని వెల్లడించారు. చంద్రబాబు సహనం, కష్టం, విజన్ కలిగి ఉన్నారన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది చంద్రబాబే అని అన్నారు. కష్టకాలంలో సహనం వ్యక్తం చేసిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబుపై నమ్మకంతోనే ప్రజలు మళ్లీ పట్టం కట్టారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు

# యాదగిరిగుట్ట అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
మొదటి పేజి తరువాయి

స్పష్టమైన వివరాలు ఇవ్వాలని అన్నారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా వదిలేయడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి స్టేటస్ రిపోర్టు తనకు అందించాలన్నారు.

టూరిజం అభివృద్ధికి కొత్త పాలసీ రూపొందించండి: సీఎం రేవంత్

స్పీడ్ ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి కొత్త పాలసీ రూపొందించాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు. ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వీటితోపాటు హెల్త్ టూరిజంను కూడా అభివృద్ధి చేయాలని తెలిపారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం పేర్కొన్నారు. ఉన్న వనరుల అభివృద్ధికి అవసరమైనచోట పీపీపీ విధానాన్ని అవలంభించాలని సలహా ఇచ్చారు. అవకాశం ఉన్నచోట హెలీ టూరిజం అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

మిలాద్-ఉన్- నబీ ఏర్పాట్లపై సమీక్ష

మిలాద్-ఉన్- నబీ ఏర్పాట్లపై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ, ఉన్నతాధికారులు, వక్ఫ్ బోర్డు చైర్మన్, సభ్యులు, ఇతర ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మరో కోవిడ్ ముప్పుకి భారత్ సిద్ధంగా ఉండాలి..
మొదటి పేజి తరువాయి

వైరస్ ఖచ్చితంగా తిరిగి పుంజుకుందని, ఈ వైరస్ సంభవించిన వారిలో 26 శాతం మరణాలు, 11 శాతం పెరుగుదల ఉందని డబ్ల్యూహెచ్ఓ నివేదించింది. ఇది ఆందోళనకరమైన విషయమని అన్నారు.

కాందహార్ హైజాక్".. దేశాన్ని కుదిపేసిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ హైజాక్ ఘటన..

ఇటీవల వ్యాప్తిలో వేరియంట్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఇది ఓమిక్రాన్ వంశానికి చెందినది. ఓమిక్రాన్ అత్యంత వేగంగా వ్యాప్తి చెందే గుణంతో పాటు రోగనిరోధక శక్తిని తప్పించుకునే లక్షణం ఉంది. జనవరిలో ప్రపంచవ్యాప్తంగా ఓమిక్రాన్ జేఎన్.1 నుంచి వేరియంట్ పుట్టుకొచ్చినట్లు గుర్తించారు. భారతదేశంలో కేపీ.2 మొదటిసారిగా డిసెంబర్ 2023 ఒడిశాలో కనుగొన్నారు. కేపీ.2 జాతి ఓమిక్రాన్ వేరియంట్ నుంచి స్పైక్ రీజియన్‌లో మూడు మ్యూటేషన్లను కలిగి ఉంది. (ఇండియన్ -2 జెనోమిక్స్ కన్సార్టియం) నుండి వచ్చిన డేటా, ఈ వేరియంట్ ఇప్పటికే భారతదేశంలో ఉందని చూపింది. ఇందులో మరియు వేరియంట్ లేదా .2 వంటి దానికి సంబంధించి జాతులు ఉన్నాయి. జూలై చివరి వారంలో సేకరించిన భారతదేశంలోని మొత్తం కోవిడ్ సీక్వెన్స్ శాంపిల్స్‌లో దాదాపు 39 శాతం ఉన్నాయి. ఇదిలా ఉంటే, కేంద్ర ఆరోగ్య శాఖ కోవిడ్ డాష్ బోర్డులో భారత్ లోని అనేక రాష్ట్రాల్లో కోవిడ్ కేసుల పెరుగుదలను చూపిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 279 యాక్టివ్ కేసులు8 ఉన్నాయి. ఓమిక్రాన్ నుంచి ఉద్భవించిన జాతులు భారతదేశంలో కోవిడ్ కేసుల పెరుగుదలకు కారణమవుతాయి.

# కాంగ్రెస్ రమ్మని పిలుస్తున్నా..

ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి ఇప్పటి వరకు 10 ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు.. శ్రావణమాసంలో భారీ చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు లీకులిస్తూ వచ్చారు.. కానీ అదేమీ జరగలేదు.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ గూటకి చేరుతున్న ఎమ్మెల్యేలకి అక్కడి పరిస్థితులు అనుకూలించడంలేదనే ప్రచారం జరుగుతోంది.. కాంగ్రెస్ రమ్మని పిలుస్తున్నా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం వెనకడుగు వేస్తున్నారట.. కేసీయార్ కు షాక్ ఇచ్చి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు. కాంగ్రెస్ లో అవే షాకులు తగులుతున్నాయనే ప్రచారం జరుగుతోంది.. కాంగ్రెస్ లో చేరిక ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తప్పా.. మిగిలిన వారందరూ క్షేత్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నారనే వాదన వినిపిస్తోంది.. నేతల సమన్వయంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకోకపోవడంతో.. జంపింగ్ ఎమ్మెల్యేలకు ప్రతి చోటా సమస్యలు ఎదురవుతున్నాయట.. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై కాంగ్రెస్ కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడం, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వర్గం సహకరించకపోవడం.. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి నియోజకవర్గ ఇన్‌చార్జి సరితతో విభేదాలు ఉండటాన్ని బీఆర్ ఎస్ నేతలు హైలెట్ చేస్తుండటంతో.. జంప్ అవ్వాలనుకునే వారు కూడా ఆలోచనలో పడుతున్నారట.. అధికార పార్టీలోకి వెళ్లి ప్రాధాన్యత కోల్పోవడం కంటే స్వంత పార్టీలోనే ఉంటూ.. పోరాడటం నయమనే భావనలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారట.. బీఆర్ ఎస్ ను చావుదెబ్బ కొట్టాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డికి స్వంత పార్టీత నేతలే సహకరించడం లేదని..

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఏడుగురు కి 70,000/- జరిమానా



కాకినాడ జిల్లా, జగ్గంపేట,ఆగస్టు 30 జనం రిపోర్టర్ : కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా జగ్గంపేట లో ఎస్సై టి రఘునాథరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుపడిన వారిపై కేసులు నమోదు చేశారు. వారిని శుక్రవారం పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జి.కృష్ణ శేషచార్య ఏడుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 70 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ



పొదిలి ఆగస్టు 30 జనం రిపోర్టర్ : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ కలెక్షన్ తోపాటు మీరు ఎక్కువ వాడని బట్టలను కూడా సేకరించి నిరుపేదలకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్కే రిహాన్న గారు ఫౌండేషన్ కు 50 చీరలు అందజేయడం జరిగింది ఈ చీరలను గతంలో కొన్ని నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ రోజు కూడా మరికొన్ని చీరలను పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న యాచకులకు పంపిణీ చేయడం జరిగింది ఈ చీరలు అందుకున్న యాచకులు ఎస్కే రిహానా గారిని మరియు వారి కుటుంబాన్ని ఆశీర్వదించడం జరిగింది దీని సందర్భంగా ప్రధాన కార్యదర్శి తవ్వా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ వీడియో చూస్తున్న మీరు కూడా ఎక్కువ వాడని బట్టలను మరియు కొంచెం బుర్రి అయితే కదా అటువంటి బట్టలను పడేయకుండా ఫౌండేషన్ కి అందించినట్లయితే మీ పేరు మీద అర్హులైన పేదలకు మరియు దివ్యాంగులకు పంపిణీ చేస్తామని మరిన్ని వివరాలకు 8500009928 నెంబర్ కు సంప్రదించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, బ్రహ్మ రెడ్డి, ఆంజనేయులు, రాధా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వాహనాలను ని క్రేన్ ద్వారా పోలీస్ స్టేషన్కు తరలించారు



నిజామాబాద్ ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ట్రాఫిక్ పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా ఖలీల్ వాడిలోని ఆసుపత్రులకు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డు పైనే వాహనాలను ఇస్తున్నారు ఈ ఆస్పత్రులకు పార్కింగ్ స్థలం ఉంటే ఖలీల్ వాడి ఆస్పత్రుల సముదాయంలో ఆసుపత్రి ల యజమానులు పోలీసులకు సహకరించారు. ఇకనుండి అందరికీ ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఖలీల్ ఖలీల్వాడి ప్రాంతంలో రోడ్డు మీద వాహనాలు పార్కింగ్ చేయవద్దని హాస్పిటల్ సిబ్బందికి మరియు అక్కడ ఉన్న దుకాణ సముదాయం వారికి ట్రాఫిక్ సీఐ ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ సూచించారు. శుక్రవారం రోడ్డుమీద ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వెహికల్స్ ని క్రేన్ ద్వారా పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు మీద వాహనాలు నిలబడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని, అక్కడ హాస్పిటల్ సముదాయం ఉన్నవారు మరియు దుకాణదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్ ఏర్పరచుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# జిల్లా పరిషత్ హై స్కూల్లో వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, జిల్లా పరిషత్ హైస్కూల్ లో,మన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కొరకు కూడా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలం హై స్కూల్లో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ముందుగా మొక్కలు నాటారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటాలని మొక్కలు మనకు అవసరమైన ప్రాణవాయువుని పర్యావరణాన్ని కాపాడతాయని మానవాళి అభివృద్ధిలో మొక్కలు ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి, గడ్డం మనుగు రవికుమార్, మండల్ ప్రెసిడెంట్, పసుపులేటి రాము, సెక్రటరీ అశోక్ ,చాట్రాది ప్రసాద్, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోల మధు కుమార్, టిడిపి నాయకులు పద్దం వెంకటకృష్ణ, జడ్పిటిసి మల్లు వసంతరావు, చిర్రి శీను, తాసిల్దార్, సందీప్ గౌడ్, సిఐ. బి. వెంకటేశ్వరరావు, ఎస్సై, నవీన్ కుమార్, హెచ్ఎం, చంద్రావతి, అశోక్ కుమార్, వెంకటేశ్వరావు, వీర్రాజు, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు,



# నేడు పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి:మండల తెదేపా పార్టీ కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి, ఆగస్టు 30 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని తెలుగుదేశం జనసేన బిజెపి కుటుంబ సభ్యులందరూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 31వ తేదీ అనగా శనివారం జరగబోయే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో మీ పంచాయతీ పరిధిలో జెడ్పీటీసీ,సర్పంచులు, ఎంపీటీసీలు,కూటమి నాయకులు కార్యకర్తలు,గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు ,బూత్ కమిటీ కన్వీనర్లు, తదితరులు వారి వారి పంచాయితీ,గ్రామ పరిధిలోని పెన్షన్లు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజవొమ్మంగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు పిలుపునిచ్చారు

# ఘనంగా శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో వనమహోత్సవ కార్యక్రమం

-పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాఠశాల సిబ్బంది

-వన మహోత్సవాలు వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత




రాజవొమ్మంగి, ఆగస్టు 30 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం పాఠశాల హెచ్ ఎం డి. గోపాలకృష్ణ,ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన పంచాయతీ సర్పంచ్ గొల్లపూడి రమణీ,ఎంపిపి గోము వెంకటలక్ష్మి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అబ్బాయి దొర,సిఐ ఎన్ సన్యాసినాయుడు,ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు,డిప్యూటీ తహశీల్దార్ ఎ సత్యనారాయణ,ఎంఇఓ సత్యనారాయణ దొర,కూటమి నాయకులు గొల్లపూడి పెద్దిరాజు,బొదిరెడ్డి త్రిమూర్తులు,గణజాల తాతారావు తదితరులు ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయించారు అనంతరం రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం అబ్బాయి దొర మాట్లాడుతూ హరితాంధ్రప్రదేశ్ కోసం అడుగేద్దాం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదామని పిలుపునిచ్చారు వృక్షసంపద ఉన్నచోట పర్యావరణ సమతుల్యంగా ఉంటుందన్నారు వృక్షసంపద లేనిచోట అడవులను అతిగా నరికివేత వలన అతివృష్టి అనావృష్టి సంభవిస్తాయని,మొక్కలు పెంపకం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని,మానవ మనుగడకు అడవులు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలియజేశారు అనంతరం వన మహోత్సవాలు గురించి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముగ్గురు విద్యార్థులకు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేశారు ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,విద్యా కమిటీ సభ్యులు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది,విద్యాశాఖ సిబ్బంది,పోలీసు సిబ్బంది,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వైకాపా నాయకులు కనిగిరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు అలాగే నూతనంగా ఎన్నికైన పాఠశాల విద్యా కమిటీ సభ్యులతో ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాఠశాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది అనంతరం విద్యార్థులకు అందజేసే మధ్యాహ్నం భోజనం వంటకాలను ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,వైస్ చైర్మన్ చీడి వెంకట రమణ,కమిటీ సభ్యులు సింగిరెడ్ల వీరబాబు,పాపాని బద్రి,తురంగి కృష్ణ,ప్రశాంత్,సూర్య కుమారి,తదితరులు పరిశీలించి వంట సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు




# 25 రోజుల్లో 1.50 కోట్ల విలువైన 570 దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 30 జనం రిపోర్టర్ :దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లు సంబంధిత యజమానులకు అప్పగించబడ్డాయి డిసిపి నరసింహ, ఐపీఎస్.మొబైల్ రికవరీ కోసం సైబరాబాద్ పోలీసులను అభినందించారు డీసీపీ క్రైమ్స్ పర్యవేక్షణలో కె,నరసింహ, ఐపీఎస్, సిసిఎస్ , ఐటీ సెల్ మరియు సైబరాబాద్ పోలీసుల సోషల్ మీడియా బృందాలు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) పోర్టల్‌ని ఉపయోగించి గత 25 రోజులుగా చోరీకి గురైన మరియు పోగొట్టుకున్న 570 మొబైల్ ఫోన్‌లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన ఫోన్‌లు, ?1.50 కోట్ల విలువైనవి, ఈరోజు (30.08.2024) సైబరాబాద్ కమిషనరేట్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో డిసిపి ద్వారా వాటి యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ క్రైమ్స్ మాట్లాడుతూ,గత ఎనిమిది నెలల్లో సైబరాబాద్ పోలీసులు మొత్తం 2,696 దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో గత మూడు నెలల్లో 1,200 ఫోన్‌లు రికవరీ చేయబడ్డాయి, గత 25 రోజుల్లో 570 తిరిగి పొందబడ్డాయి. గత మూడు నెలల్లో రికవరీ చేసిన 1,200 మొబైల్ ఫోన్లలో మాదాపూర్ సీసీఎస్ నుంచి 101, రాజేంద్రనగర్ సీసీఎస్ నుంచి 87, శంషాబాద్ సీసీఎస్ నుంచి 100, మేడ్చల్ సీసీఎస్ నుంచి 95, బాలానగర్ సీసీఎస్ నుంచి 97, ఐటీ సెల్ ద్వారా 90 ఉన్నాయి. బిజెపి నొక్కిచెప్పారు, "మొబైల్ ఫోన్‌లు మన దైనందిన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, ముఖ్యమైన సమాచారం మరియు ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను కలిగి ఉంటాయి. దొంగలు కనికరం లేకుండా ఉంటారు, కాబట్టి పోలీసులు వారి రికవరీ ప్రయత్నాలలో సమానంగా పట్టుదలతో ఉండాలి. చాలా మందికి విద్యాబుద్ధులు ఉన్నప్పటికీ, దొంగిలించబడిన మొబైల్‌లు దుర్వినియోగం కాకుండా ఎలా నిరోధించాలో కొందరికే తెలుసు.అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న (సిఈఐఆర్)పోర్టల్ ద్వారా వారి సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా నేరుగా మొబైల్ ఫోన్‌లను పోయినట్లయితే రిపోర్ట్ చేయాలని ఆయన ప్రజలను కోరారు. (సిఈఐఆర్) పోర్టల్‌ని ఉపయోగించడం దొంగిలించబడిన ఫోన్‌ల దుర్వినియోగాన్ని నిరోధించడంలో సహాయపడుతుందని మరియు వాటి వేగవంతమైన రికవరీని సులభతరం చేస్తుందని అతను హైలైట్ చేశాడు.గ్రహీతలలో ఒకరు తన అనుభవాన్ని పంచుకున్నారు, "నేను కదులుతున్న బస్సులో నా మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాను మరియు నేను దానిని మళ్లీ చూడలేనని అనుకున్నాను. నేను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో నష్టాన్ని నివేదించాను మరియు నాకు ఆశ్చర్యం కలిగించే విధంగా, సైబరాబాద్ పోలీసులు దానిని త్వరగా రికవరీ చేసి నాకు తిరిగి ఇచ్చారు. సైబరాబాద్ పోలీసుల విశేష కృషికి నేను నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మరొక గ్రహీత ఇలా అన్నాడు,నేను బైక్ నడుపుతున్నప్పుడు నా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాను మరియు ఫిర్యాదు చేయడానికి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లాను. పోలీసులు నన్ను మర్యాదపూర్వకంగా స్వీకరించారు మరియు నా ఫోన్‌ను వారు రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. కొద్దిసేపటి తర్వాత, నా మొబైల్ కనుగొనబడిందని మరియు నాకు తిరిగి ఇవ్వబడుతుందని వారు నాకు తెలియజేశారు. వారి సత్వర చర్య కోసం నేను నిజంగా సైబరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. " రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ల గ్రహీతలు తమ సంతోషాన్ని మరియు కృతజ్ఞతలు తెలిపారు. డీసీపీ క్రైమ్స్ కె,నరసింహ, ఐపిఎస్, సిసిఆర్‌బి, ఎసిపి క్రైమ్స్ కళింగరావు, సిసిఎస్ ఎసిపి కె కృషిని కూడా అభినందించారు.శశాంక్ రెడ్డి, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ సంజయ్ కుమార్, శంషాబాద్ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ పవన్, బాలానగర్ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ రాజు, మేడ్చల్ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ నరసింహ, ఐటీ సెల్ ఇన్ స్పెక్టర్ జగదీశ్వర్, సోషల్ మీడియా ఇన్ స్పెక్టర్ ఆంజనేయులు, సోషల్ మీడియా ఎస్ ఐ శశిధర్, ఏహెచ్ టీయూ ఇన్ స్పెక్టర్ జమేష్ పూర్, సీఎస్ ఐవెంకటేశ్వర్లుతో పాటు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, ఐటీ సెల్ టీమ్, సీసీఎస్ టీమ్‌తో కలిసి మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో విశేష కృషి చేశారు..

# చిన్న మధ్యతరహా పరిశ్రమల మినిస్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే శిరీషా దేవి

నియోజకవర్గంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేత



రాజవొమ్మంగి, ఆగస్టు 30 జనం రిపోర్టర్ : అమరావతిలో శుక్రవారం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం శిరీష దేవి ఆమె భర్త నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రామీణ పేదరిక నిర్మూలన,సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమల సొసైటీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రంపచోడవరం నియోజకవర్గంలోని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు ఆయనకు అందజేయడం జరిగిందని వారు తెలియజేశారు సమస్యలపై సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు

# రెడ్డి గణపవరంలో కూటమి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం జరిగింది



బుట్టాయిగూడెం ఆగస్టు 30 జనం రిపోర్టర్ :ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం, రెడ్డి గణపవరం పంచాయతీ పైడాకుల మామిడి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం భాగంగా ఫారెస్ట్ సిబ్బందితో మొక్కలు నాటే కార్యక్రమం రెడ్డి గణపవరం సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం మొక్కల్ని నాటి, పర్యావరణానికి ఊపిరి పోసి, కాలుష్యాన్ని తరిమికొట్టి, మనమందరం ఆరోగ్యంగా జీవిద్దామని అన్నారు. ప్రాంగణంలో మనం-వనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. రావి, వేప, నాగమల్లి, తదితర మొక్కలు నాటి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ఏపీలో పచ్చదనం పెంపొందించేందుకు మహాకూటమి ప్రభుత్వం మనం-వనం కార్యాక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుం దన్నారు. హాయినిచ్చే నీడతో పాటు, అందమైన పూలు, ఫలసాయంతో మానవ జాతి మనుగడకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. గత కొన్నేళ్లుగా చెట్లను వివిధ



రకాల అవసరాల పేరుతో విచ్చలవిడిగా కొట్టేయడంతో వాయుకాలుష్యం పెరిగిందన్నారు. కాలుష్య రక్కసి కారణంగా అనారోగ్య సమస్యలూ వెంటాడుతున్నాయన్నారు. కాలుష్య నివారణకు మహాకూటమి ప్రభుత్వం 'వన మహోత్సవం' కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, రోడ్లకు ఇరువైపులా మొక్కల్ని నాటాలని.. వాటిని నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల సెక్రెటరీ,గురజాల వెంకటేశ్వరరావు, ఇల్లా హరిబాబు, పిడక మురళి, ఉమ్మడి సిద్ధిరాజు, ఆల సత్యనారాయణ, కొత్తపల్లి రవీంద్ర, ఫారెస్ట్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు,

# ప్రతి బస్తి కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ద్వేయంగా పనిచేస్తునం..



సంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి, నేతాజీ నగర్ కాలనీ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బస్తీబాట, శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో కలిసి పర్యటించి ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలో మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్,సిసి రోడ్లు,నిర్మాణము పనులను పూర్తి చేయాలని మరియు మంచి నీటి వసతిని మెరుగు పర్చాలని ,పారిశుద్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ని కోరారు. అనంతరం.స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని, సరైన చర్యలు తీసుకోకపోవటం, శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్యపాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, దృష్టికి తీసుకుని వచ్చారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూ కాలనీ లో మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి నేతాజీ నగర్ కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. మూడున్నర సంవత్సరాలు వ్యవధిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యాకమాలు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతూ పని చేస్తానని వారు అన్నారు, నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఎక్కడ కూడా సమయాన్ని వృధా చేయకుండా గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం కోసం శ్రమిస్తూ ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్, నేతాజీ నగర్ కాలనీ ఉప అధ్యక్షులు రాయుడు, సీనియర్ నాయకులు శేఖర్, రాజు, చంద్ర మౌళి సుమన్, మన్నే రమేష్, బాలరాజు,నేతాజీ నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# నూతన బస్సు సర్వీస్ ను ప్రారంభించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



పటన్ చెరువు నియోజకవర్గం ఆగస్టు 30 జనం రిపోర్టర్ : పటేల్ గూడ బీఎచ్ఈఎల్ మెట్రో కాలనీ నుండి మెహిదీపట్నం వరకు రెండు నూతన బస్సు సర్వీసులను ఈరోజు గౌ పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ప్రారంభించారు. పటేల్ గూడ బీఎచ్ఈఎల్ మెట్రో కాలనీ-మెహిదీపట్నం కు ఏర్పాటు చేసిన రెండు బస్సులో ప్రయాణించి తొలి టికెట్ తీసుకున్నారు. ఈ బస్సు పటేల్ గుడా మెట్రో కాలనీ నుండి బయలుదేరి బీరంగూడ, లింగంపల్లి, అల్విన్ క్రాస్ రోడ్స్, కొండాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం మెట్రో స్టేషన్, టోలిచౌకి మీదుగా మెహిదీపట్నం వెళ్తుందని నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వనమహొత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ఆమదాలవలస నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిలోని ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు . ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు శ్రీ కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలవాటు చేసుకోవాలని అని అన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు తెలియజేస్తూ చెట్లు అంతరించిపోవడం వలన కాలుష్యం పెరిగే వర్షధారణ పై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. మనం బ్రతకడానికి గాలి నీరు వెలుతురు అవి చాలా ముఖ్యమైనవి అని సూచించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ ఎంపీడీవో వాసుదేవరావు పలు సంబంధిత అధికారులు, నాయకులు జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, తమ్మినేని విద్యాసాగర్ మొదలవలస రమేష్ తమ్మినేని గీత నూకరాజు సనపలడిల్లేశ్వరరావు మరియు మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# తాళ్లపాలెంలో అధ్వానంగా పారిశుధ్యం..



పొన్నూరుఆగస్టు 30 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. గ్రామంలోని సైడ్ కాలువల్లో మురుగునీరు నిలిచిపోయి చెత్త వ్యర్థాలతో నిండిపోయింది. పారిశుధ్యం లోపం వలన గ్రామంలో దోమలు ఉధృతమై ప్రజలు పలు రోగాల బారిన పడాల్సి వస్తుంది. మరోపక్క చెత్త వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా గ్రామంలో దర్శనమిస్తున్నాయి. గ్రామాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలే సీజనల్ వ్యాధులు ప్రబలి రోజుల్లో పారిశుధ్యం లోపించటం వలన ప్రాణాంతకర వ్యాధులు వస్తాయని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో సున్నం బ్లీచింగ్ చల్లిన దాకాలు లేవని ఆరోపించారు. గ్రామాధికారులు పారిశుధ్యన్ని పట్టించుకోవడంలేదని గ్రామం లో మరికొన్ని సైడ్ కాలువలు లేక మురుగునీరు ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోయి ఉంటుందని తెలిపారు. ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు బేబీ సౌండ్ ను అధికారులతో కలిసి మేయర్ పరిశీలించారు,



రంగారెడ్డి జిల్లా, శేరిలింగం పరి నియోజకవర్గ, ఆగస్టు 30 జనం రిపోర్టర్ : చెరువులను సుందరికరించే పర్యటనలో భాగంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు బేబీ పౌండ్ ను పరిశీలించడం జరిగినది వినాయక నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి కొలను వెంటనే శుభ్రపరిచి కొత్తనీటితో నింపాలని, పలు ప్రాంతాల్లో రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్యం వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, పారిశుధ్య నిర్వహణలో అశ్రద్ధ వహించవద్దన్నారు. శోభ యాత్ర జరిగే ప్రాంతాల్లో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పకమిషనర్లు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, పారిశుధ్యం, ఎంటమాలజీ విభాగం, మెడికల్ అధికారులు, జిహెచ్ఎంసి అన్ని శాఖల సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు..



# అర్బన్ సీఐ రవి కిరణ్ ను కలిసిన రాధా రంగా మిత్రమండలి..



పొన్నూరు ఆగస్టు 30 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ సిఐ రవి కిరణ్ ని శుక్రవారం గుంటూరు జిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు యన్నం నాయుడు, జనసేన పార్టీ నాయకులు, పట్టణ జనసేన పార్టీ కార్యదర్శి తోట నాగరాజు, మిరియాల చంద్రకాంత్, పోకల చిన్న, పెద్దబాబు, హనుమంతు మర్యాదపూర్వకంగా కలిశారు.

# డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు....

## -హెలిప్యాడ్, శంకుస్థాపన, మీటింగ్ ప్రాంతాల పరిశీలన....

## -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం ఆగస్టు 30 జనం రిపోర్టర్ : డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, గోదావరిఖని , మంచిర్యాల జోన్ పరిధి జైపూర్ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ , చెన్నూర్ ల కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తో కలసి పరిశీలించారు. కమీషనరేట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ గ్రౌండ్, రామగుండం, గోదావరిఖని జైపూర్ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ప్లాంట్, చెన్నూర్ లలో పలు శంకుస్థాపన చేసే స్థలాలు, సభ వేదికను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి, డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన , మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ , అడిషనల్ డీసీపీ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, సిఐలు, ఎస్ఐ పాల్గొన్నారు.



# శానిటేషన్ పనులు పరిశీలించిన కమిషనర్ రమేష్ బాబు



పొన్నూరు ఆగస్టు 30 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని జి బి సి రోడ్డు లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు శానిటేషన్ పనులను పరిశీలించారు. రోడ్డు వెంబడి ప్రధాన మురుగు కాలువల్లో నీరు పారుదల, చెత్తాచెదారం, సిబ్బంది పనితీరు ను పరిశీలించారు. పట్టణంలో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. శానిటేషన్ పనులపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవు: శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్



పొన్నూరు ఆగస్టు 30 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లోని కసుకర్రు రోడ్డులో గల విజయదుర్గ బార్ అండ్ రెస్టారెంట్లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్లో పరిశుభ్రత, త్రాగునీరు తదితర వసతులను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వ్యర్థాలను అందించాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూడాలని హెచ్చరించారు. సచివాలయ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్తక వ్యాపార సంఘం నూతన అధ్యక్షులుగా తాటికొండ విజయ్



అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 30 జనం రిపోర్టర్ : అమరచింత పట్టణ నూతన వర్తక వ్యాపార సంఘం కమిటీ పట్టణంలోని మార్కెట్ స్వామి దేవాలయంలో శుక్రవారం వర్తక వ్యాపారుల సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా తాటికొండ విజయ్ గౌరవ అధ్యక్షులుగా ఈశ్వరయ్య శెట్టి ఉపాధ్యక్షులుగా నరసింహులు గౌడ్ షంషీర్ ప్రధాన కార్యదర్శిగా తోకలి రమేష్ నాయుడు కోశాధికారిగా చిన్ని రమేష్ సలహాదారులుగా కలాం పాషా కుమ్మరి వెంకటయ్య తో పాటు మరో పదకొండు మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తాటికొండ విజయ్ మాట్లాడుతూ పట్టణంలో వ్యాపార అభివృద్ధి కోసం రాజకీయ నాయకులు కావలసిన వనరులను సమకూర్చాలని కోరారు. అమరచింతకు నేరుగా వనపర్తి బస్సులు రావాలని అప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణంలో వ్యాపారాలు అంతంత మాత్రమే కొనసాగుతున్నాయని షాపుల అద్దెలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి ప్రజలు కొనుగోలు అవసరాలు తీర్చుకునేందుకు బస్సు సౌకర్యం ఉండాలన్నారు. పట్టణంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయడం వల్ల మున్సిపాలిటీ అభివృద్ధి చెందే అవకాశం ఉందని తద్వారా వ్యాపారాలు అభివృద్ధి లోకి వస్తాయని అన్నారు. పట్టణంలో సిసి కెమెరాల ఏర్పాటు కోసం పోలీసులు తమ సహకారాన్ని కోరారని తమ వంతు సహకారంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తామని విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వ్యాపార సంస్థల యజమానులు 70 మంది పాల్గొన్నారు.

# ఉమ్మడి మండలాల్లో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం



అమరచింత /ఆత్మకూర్ వనపర్తి జిల్లా ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వార్డుల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్లు మంగమ్మ గాయత్రి వార్డులోని ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా డ్రైనేజీలు పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ ను పిచికారీ చేయించారు. సీజనల్ వ్యాధులపై కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు నూరుల్ నజీబ్ నాగరాజు వైస్ చైర్మన్ లు జిఎస్ గోపి విజయ భాస్కర్ రెడ్డి తో పాటు అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# చౌక్కాకుల బంధ ఆక్రమణలనులితొలగించండి ఎమ్మెల్యే కూన రవికుమార్ వినతి పత్రం అందజేస్తున్న రైతులు



ఆమదాలవలస ఆగస్టు 30 జనం రిపోర్టర్ : మున్సిపాలిటీ పరిధిలో శ్రీకాకుళం రూరల్ మండలం ఆరో వార్డు సప్త పురాలు కాళింగ మన్నయ్య పేట గ్రామంలో చింతాడ రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 290 ప్రభుత్వ స్థలం అయి నటివంటి చౌక్కా కుల బంధ ఆక్రమణ కోరల్లో చిక్కి శూల్యం మైంది. సకాలంలో సాగునీరు అందడం లేదని పలుమార్లు రైతులు జిల్లాపలు సంబంధిత అధికారులకు ఆక్రమణ తొలగించి సకాలంలో వ్యవసాయనికి సాగునీరు అందేలా చూడాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పేపర్లో కథనాల మేరకు ఆర్డిఓ ఎమ్మార్వో సర్వేర్లతో స్పందించి పరిశీలన చేశారు. పరిశీలనలో(5.60) ఐదు ఎకరాల అరవై సెంట్లు కబ్జా గురైందని వాస్తవమే తెలుసుకొని వారం రోజుల్లో ఖాళీ చేయాలని కబ్జాదారులకు నోటీసులు జారీ చేశారు. లేని యెడల చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేస్తూ రెవెన్యూ సర్వేర్లు అధికారి బృందంతో హద్దులు నిర్ణయించారు. మిగతా చర్యలు మున్సిపల్ అధికారులే చేపట్టాలని రైతులకు తెలియజేశారు. అలాగే నోటీసులు గడువు దాటిన చర్యలు లేవని రైతులు ఆవేదనచెందుతూ ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవి కుమార్ కి వినతి పత్రం అందజేస్తూ రైతులకు న్యాయం చేయాలని చౌక్కా కుల బంధ ను తొలగించి సకాలంలో సాగు నీరు అందించాలని కోరారు. ఈ కార్య క్రమం లో జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు వార్డ్ ఇంచార్జ్ పాతిన వెంకటరమణ. కూన సుందర్ రావు గురుగుబెల్లి రాజశేఖర్ రావు గురుగుబెల్లి కృష్ణమూర్తి అన్నెపు కృష్ణ కాంత్ పైడి మోహన రావు పాల్గొన్నారు

# వాడవాడలా వన మహొత్సవ కార్యక్రమం.



పొన్నూరు ఆగస్టు 30 జనం రిపోర్టర్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన వనం- మనం (వన మహోత్సవం) కార్యక్రమంలో భాగంగా పొన్నూరు గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి శ్రేణులు , ప్రజలు పాల్గొని రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. వాతావరణం సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం తలపెట్టిన వన మహొత్సవం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ఎన్టీపీసీ జడ్పీహెచ్ఎస్ లో 28 నుంచి ప్రారంభమై నిన్నటితో ముగిసిన జోనల్ లెవెల్ 68వ.ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు ....



రామగుండం ఆగస్టు 30 జనం రిపోర్టర్ : స్థానిక రామగుండం మండలం జడ్పీహెచ్ఎస్ ఎన్టిపిసి లో ఈ నెల 28 నుంచి ప్రారంభమైన రామగుండం జోనల్ లెవెల్ 68వ. ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు నేటితో ముగిసాయి, కాగా 28న. బాలుర ఆటల పోటీలు 29న, బాలికల ఆటల పోటీలు 30న. బాల బాలికల అథ్లెటిక్స్ మొదలగు పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జోనల్ సెక్రటరీ లక్ష్మణ్, పిఈడి జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభారాణి, పిఈడి ఎన్టిపిసి జడ్పీహెచ్ఎస్ పిఈడి ఇంచార్జ్ జావిద్ లు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు, కాగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో సహకరించిన ఎన్టిపిసి జెడ్పిహెచ్ఎస్ పీఈడి జావిద్ కి, లక్ష్మణ్, శోభారాణి పీఈడీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడు మండలాలకు ఎంఈఓ అయినటువంటి ఆరేపల్లి రాజయ్య విచ్చేసి క్రీడాకారులను అభినందించారు. అథ్లెటిక్స్ క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు.



# జాతి మనుగడకి మాతృభాష తెలుగు కీలకమైనది



ప్రత్తిపాడు, ఆగస్టు 30 జనం రిపోర్టర్ : మానవజాతి మనుగడకి మాతృభాష ఎంతో కీలకమైనదని ప్రధానో పాధ్యాయులు కే రాఘవ కుమార్ తెలిపారు గురువారం మండలంలోని లంపకలోవ జడ్పీ హైస్కూల్లో మాతృభాష మరియు క్రీడా దినోత్సవాన్నీ ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష పురోభివృద్ధికి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చేసిన సేవలు కొనియాడారు. రామ్మూర్తి పంతులు జయంతిని మాత్రుభాషా దినోత్సవం గా పాటిస్తున్నారన్నారు.భారత హాకీ టీమ్‌కి ఎనలేని సేవలు అందించి,హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన లెజెండరీ హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్ చంద్. హాకీలో ప్రపంచంలోనే బెస్ట్ ప్లేయర్లలో ధ్యాన్‌చంద్ పేరు టాప్‌లో ఉందన్నారు.మేజర్ ధ్యాన్ చంద్ కెప్టెన్ గా ఒలింపిక్స్ లో వరుసగా మూడోసారి స్వర్ణం సాధించడం భారతదేశానికి గర్వకారణమన్నారు.ధ్యాన్ చంద్ జన్మదినమైన ఆగస్టు 29ని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు గణపతి రావు, మహర్షి, గంగరాజు, నరేష్ లను ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు వ్యాసరచన వకృత్వ,చిత్రలేఖనం,కబడ్డీ, కోకో,పరుగుపందెం లను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు కోడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్వచ్ఛత ప్రక్వడ దీన్

## ఎంఈఓ కార్యాలయంలో సమగ్ర శిక్ష సిబ్బందికి స్వచ్ఛత ప్రక్వడపై అవగాహన



ప్రత్తిపాడు, ఆగస్టు 30 జనం రిపోర్టర్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎంఈఓ కార్యాలయంలో గురువారం కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ చామంతి నాగేశ్వరరావు సిఆర్పి లకు స్వచ్ఛత ప్రక్వడ పై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు స్థానిక ప్రజా ప్రతినిదులతో కలిసి స్వచ్ఛత ప్రక్వడ దీన్ స్థానికంగా ప్రచారం చేయాలన్నారు. సెప్టెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు గ్రామాలలో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన అనంతరం మండలంలోని జడ్పీ హైస్కూల్లో ఓమ్మంగి, ధర్మవరం, హై స్కూల్ ప్రత్తిపాడు, గొల్లప్రోలు ఎంఈఓ వి రాజబాబు,బోడ్డేటి శివప్రసాద్ తో కలిసి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించారు ఆయన వెంట సిఆర్పిల రాష్ట్ర అధ్యక్షుడు రాంజీ ప్రసాద్, సీఆర్పీలు గంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేడు రామగుండానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాక...



రామగుండం ఆగస్టు 30 జనం రిపోర్టర్ :సింగరేణి కంపెనీ, రామగుండం కార్పొరేషన్ లో మౌలిక వసతుల కోసం అభివృద్ధి పనులు చేపట్టేందుకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసేందుకు పెద్ద ఎత్తున అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు రామగుండం నియోజక వర్గం లోని సింగరేణి కంపెనీలో బొగ్గును మరింత ఉత్పత్తి చేసేందుకు కంపెనీకి సంబంధించిన అభివృద్ధి పనులు, రామగుండం కార్పొరేషన్ లోని ప్రజల మౌలిక వసతుల కోసం చేపడుతున్న అభివృద్ధి పనుల శిలాఫలకాలను ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, సింగరేణి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గోదావరిఖని పట్టణంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ నియంత్రణ అధికారి తెలిపారు.

# హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



హసన్ పర్తి మండలం ఆగస్టు 30 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండలంలోని ఎం. జె. బి.పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ హాజరై మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని నేటి విద్యార్థులే రేపటి భావిభారత నిర్మాతలని క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని విద్య కాషాయకరణకు, విద్య విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు సైతం పోరాటం చేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి పైన ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు బండారి ప్రవీణ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు.



పొన్నూరు ఆగస్టు 30 జనం రిపోర్టర్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రత పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ సిబ్బంది, పలువురు విద్యార్థులు సామూహిక వ్రత పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ వ్రతమంటే నియమబద్ధమైన నడవడిక, క్రమశిక్షణతో కూడిన ఆచరణ, వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో ప్రాముఖ్యాన్ని తెలియజెప్పడమే వ్రతం ఆంతర్యమన్నారు. వరం అంటే శ్రేష్ఠతని, మనకు దక్కేది ఏదైనా అత్యుత్తమైనదిగా ఉండాలని కోరుకుంటామన్నారు. అలాగే జీవితంలో ఏ బాధ్యతల్ని స్వీకరించినా ఉత్తమంగా నిర్వర్తించాలన్నారు. శ్రద్ధ, ఆసక్తులతో చేస్తేనే సత్ఫలితాలు వస్తాయన్నారు. కాబట్టి చదువైనా, ఇతర పనులైనా మనసుపెట్టి పూర్తి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆహ్లాదానికి, ఉత్సాహానికి, ప్రసన్నతకు, చిరునవ్వుకు అమ్మవారు ప్రతీక అని తెలియజేసారు. ప్రసన్నంగా, కారుణ్యంతో సౌమ్యలక్ష్మిగా కనిపించే ఆ తల్లే ఆగ్రహిస్తే వీరలక్ష్మిగా మారుతుందన్నారు. ఆశావహ దృక్పథంతో విజయం సాధిస్తే జయలక్ష్మిని, తలపెట్టిన కార్యానికి కావాల్సిన విజ్ఞానం, సమయస్ఫూర్తి, నిర్ణయ శక్తులను సంపాదించడం ద్వారా విద్యాలక్ష్మిని ఆరాధించవచ్చునన్నారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని, విశేష ఫలితాలు దక్కుతాయని తెలిపారు. విదేశీయులు సైతం ప్రస్తుతం మన సంప్రదాయాలను ఆచరిస్తున్నారని తెలిపారు. మన పండుగలు, వాటిని జరుపుకునే తీరు చూసి ప్రపంచం అబ్బురపడుతోందన్నారు. ఎప్పటికీ మన సంస్కృతిని యువత మరిచిపోరాదనే ఉద్దేశంతో ఇలా అన్ని పండుగలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత విఘ్నేశ్వర పూజ అనంతరం వరలక్ష్మీ వ్రతం కొనసాగింది. కళాశాల విద్యార్థినులు ప్రత్యేక పూజల్లో ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపల్లెలో ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు..



రేపల్లె **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా రేపల్లెలో పరిటాల యువసేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రేపల్లె నుండి నల్లూరిపాలెం వరకు పరిటాల యువసేన నాయకులు బైకులతో ర్యాలీగావెళ్లి పరిటాల రవీంద్ర విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ .. అనంతరం నల్లూరిపాలెం భూ గ్రామస్తులతో కలిసి కేక్ చేశారు. ఈ సందర్భంగా ధరణి కుమార్ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర పేద ప్రజల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా ఇప్పటివరకు అనేకమార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వాతావరణం అనుకూలంగా లేని కారణంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయలేదన్నారు ఈ సందర్భంగా నెల్లూరు పాలెం లో పరిటాల రవీంద్రబాబు విగ్రహం ఎదుట భారీ కేకులు కట్ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు రేపల్లె పరిటాల యువసేన కార్యాలయంలో కూడా కేక్ కట్ చేసి చేశారు.ఈ కార్యక్రమంలో తేజ్ కుమార్, పాపారావు, అగస్య, రామారావు, కళ్యాణ్, మురళి, సురేష్, పవన్, సతీష్ మరియు టీడీపీ కార్యకర్తలు, యువసేన సభ్యులు పాల్గొన్నారు..

## ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు - అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖలి



రేపల్లె **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తో పట్టణంలో భారీ వర్షం నమోదయింది గురువారం రాత్రి పట్టణంలో నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాక శుక్రవారం ఉదయం నుండి విడతల వారి వర్షం కురుస్తూనే ఉంది వర్షం కురియడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటివరకు ప్రాజెక్టులో నిండా మీరు ఉన్నప్పటికీ పంట పొలాలకు పంట కాలవలు సరిగా లేని కారణంగా నీరు అందక రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు వారి పేరు ఎండలకు నిండి పోతూ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ సమయంలో వర్షాలకు వేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇంకా మూడు రోజులు పాటు వర్షాలు కురుస్తాయి అని రైతులు ఆనందంగా ఉన్నారు

**లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో శుక్ర శనివారాలలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాలు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు రోణంకి కూర్మనాద్ చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. వాయుగుండంగా బలపడే అవకాశం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మరింతగా బలపడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు కదులుతూ ఆదివారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో శుక్రవారం, శనివారం అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, మిగిలిన చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.అలాగే ఆదివారం కూడా అక్కడక్కడ భారీ వర్షాలు, మిగిలినచోట్ల మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. కోస్తాతీరం వెంబడి గంటకు 45-55 కిమీ వేగంతో ఈదురుగాలులు వియనున్నాయని, శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ ప్రకటించింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలియజేసింది

## గ్రామదేవత బురుగలమ్మ కు ప్రత్యేక పూజలు



రేపల్లె **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** పట్టణంలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ లక్ష్మి బూరుగులమ్మ అమ్మవారికి ఈరోజు శ్రావణమాస నాలుగోవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఉదయము సాయంత్రము నెమలి ఈకలతో అమ్మవారికి చీర అలంకరించడం జరిగినది . ఈ సందర్భంగా భక్తులు ఉదయంనుడే భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . తమ మొక్కు బదులు చెల్లించు కొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## పొన్నూరులో నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం.

### కమిషనర్ రమేష్ బాబు.



పొన్నూరు **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలో 5.888 మంది లబ్ధిదారులకు రూ. 2.51 కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వార్డు సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటలకు పెన్షన్లు పంపిణీ చేస్తారని లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని కమిషనర్ రమేష్ బాబు కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఆముదాలవలస మున్సిపాలిటీ **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** పరిధిలో సప్తపురాలు ఆరో వార్డు కె.మన్నయ్య పేట గ్రామంలో ఈ రోజు స్కూల్ ఆవరణలో వన మహోత్సవంలో పాల్గొని టిడిపి గ్రామ కార్యకర్త కూన శ్రీనివాసరావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేస్తూ ప్రతి శుభకార్యానికి మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే చెట్లు నరికిన తర్వాత వెంటనే మొక్కలను నాటాలని అని అన్నారు. గాలి నీరు వెలుతురు ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుగుబెల్లి రవికుమార్ ఉపాధ్యాయులు స్వామి , కొర్రాయి జ్యోతి స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు....

**-2364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం....**

**వీరిలో 243 మంది మహిళలు**

**త్వరలోనే ఉత్తర్వుల జారీ....**

**-సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి....**



రామగుండం **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** 2024 సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్ (పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారికి తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుందనీ తెలిపారు. సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు,ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని. అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పొరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1 ఏరియాలో 563 మంది, రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నారనీ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ఆమదాలవలస మండలం **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** తోటాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కలివరపు రామకృష్ణ గుండె సంబంధిత వ్యాధికి గురైనందున సహాయంగా ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 15,00,000 రూపాయలు ఆర్డర్ ని కుటుంబసభ్యులకు శుక్రవారం అందజేశారు. పేదలకు అండగా ప్రభుత్వం ఉంటుందని శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు.అలాగే పేదలను ఆరోగ్యపరంగా ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంత గానో ఉపయోగపడుతుంది అన్నారు.

## తుపాకులగూడెం బ్యారేజి నుండిమైదానప్రాంతానికి తాగు సాగునిరు తరలించడం కోసమే మంత్రులపర్యటన

### డా జాడి రామరాజు నేత



కన్నాయిగూడెం **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ఆగస్టు 30 శుక్రవారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లో గోదావరి పరిహారక ప్రాంత అభివృద్ధిని ద్వంచం చేసి ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న వనర్లను దోచుకొని అభివృద్ధికి అడ్డుకట్టవేసిన కాంగ్రెస్ నాయకుల కన్ను తుపాకులగూడెం సమ్మక్క సారక్క బ్యారేజి లో నీళ్లపైన పడి ఏజెన్సీ ప్రాంతాల రైతు లకు నీటి చుక్క దక్కకుండా మైదాన ప్రాంతానికి తరలించుకొని పోవడం కొసం తుపాకులగూడెం సమ్మక్క సారక్క పర్యటన చేశారాణి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి ని అడ్డుకొని ఇక్కడ నుండి నాటి కాంగ్రెస్ నేతలు దేవదుల ఎత్తిపోతల పథకం పేరు తో ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చిన నాయకులు ఈ ప్రాంత వానర్లను దొసుకెల్లారని అన్నారు ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యే ల పర్యటన చూస్తుంటే ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కన్నా ఈ ప్రాంత వానర్లపైన మక్కువ గా ఉన్నట్టు ఉన్నాడని అన్నారు అదే విదంగా ఏటూరునాగారం లో నిర్మించిన బస్ డిపో ను తొర్రూర్ కు తరలించుకొని పోయి ఏజెన్సీ ప్రాంతాలకు తీరని అన్యాయం చేసిన కడియం శ్రీహరి ఏ మొఖం పెట్టుకొని తుపాకులగూడెంవచ్చారో అదే విదంగా నాడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి ధర్మసాగర్ కు నీళ్లు తరలించుకొని వెళ్లిన కడియం శ్రీహరి ఈ ప్రాంత అభివృద్ధికి అడ్డుకట్ట వేసిన కడియం శ్రీహరి తుపాకులగూడెం పర్యటన చెయ్యడానికి కారణం ఏమిటో మంత్రి చెప్పాలని అన్నారు అదే విదంగా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు ఆలోచించండి పంచాయతీ రాజ్ శాఖమంత్రి తెలంగాణ మంత్రులు ఎమ్మెల్యే లు తుపాకులగూడెం సమ్మక్క సారక్క బ్యారేజి మంత్రుల పర్యటన లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు రైతులకు కలిగే లాభం ఏమిటో మంత్రి చెప్పాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు

## సారా బట్టిపై పోలీసులు దాడి..



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామ శివారున అక్రమంగా నిర్వహిస్తున్న సారాబట్టిపై జగ్గంపేట పోలీసులు దాడులు నిర్వహించారు. మల్లిశాల గ్రామ శివారున సారా తయారు చేస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి .రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా బట్టి తో పాటు సారా కాసేందుకు నిలవ ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ రఘురాధరావు తెలిపారు. సారా తయారీకి పాల్పడుతున్న చీకట్ల త్రిమూర్తులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు...

## ఆరోగ్యభీమ మరియు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

రేపల్లె **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ఐటీసీ బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య భీమా మరియు ఆర్థిక అక్షరాస్యత అంశాలపై మండల స్థాయి అవగాహన ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం పట్టణం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పిఎం జేజే వై, పి ఎం ఎస్ బి వై, ఆయుష్మాన్ భారత్ వంటి జీవిత బీమా కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ఉన్న పేదలకు ఆరోగ్య బీమా ప్రయోజనం కలుగుతుందని కాబట్టి దీనిని ముఖ్యంగా గ్రామాల్లోని ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికులు వినియోగించుకోవాలని సెర్ప్ సంస్థ పి సి వో శ్రీ నారాయణ వివరించడం జరిగింది. ప్రధానమంత్రి సురక్ష యోజన(పి ఎం ఎస్ బి వై )ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన( పిఎం జేజే వై)ప్రధానమంత్రి ముద్ర యోజన, అదే విధంగా అటల్ పెన్షన్ యోజన, మొదలగు భీమా పథకాల ప్రయోజనాలు గురించి వివరించి,అర్హులైన ప్రతి ఒక్కరు కూడా వీటిని ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్కరూ కూడా ఆర్థిక విషయాల్లో పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఏం పీ డి ఓ కే శివపార్వతి. మాట్లాడుతూ క్లాప్ మిత్రాలంతా ఎంతగానో మండల పారిశుధ్య కార్యక్రమాల్లో కష్ట పడుతున్నారని ఇది ఎంతో సంతోషించదగ్గ విషయమని, వీరందరిని గౌరవించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఇ ఓ పీ ఆర్ డి కె ఎస్ మల్లికార్జున , సెర్ప్ సంస్థ సి ఓ ఎన్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## యు పి ఎస్ వద్దు పాత పెన్షన్ అమలు చేయాలి





రేపల్లె **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** కేంద్రప్రభుత్వం తీసుకోవచ్చినా యూపిఎస్ పెన్షన్ స్కీమ్ వ్యతిరేకిస్తూ... ఉద్యోగులు అందరికీ (పాతపెన్షన్)ఓపిఎస్ అమలు చేయాలని...ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ అధ్వర్యంలో నిరసన తెలియజేశారు... మండలం తహసీల్దార్ ఏం.శ్రీనువాసరావు కి వినతిపత్రం అంద జేశారు... యు పి ఎస్ పెంక్షన్ ని వద్దు..పాత పెంక్షనే అమలుచేయాలి అంటు నినాదాలతో ర్యాలీగా తాహసిల్దార్ ఆఫీస్ లో వినతిపత్రం అందించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు నినాదాలతో నిరసన తెలిపారు.యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూలి పెన్షన్ అనేటువంటిది ఉద్యోగుల హక్కు,బిక్షకాదు కేంద్రప్రభుత్వం ఉద్యోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది, సిపిఎస్ పేరుతో గతంలో ఉద్యోగులు దాచుకున్న వాటినే పెన్షన్ ఇస్తామన్నా కేంద్రప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగులకు ఏదో అదనంగా పెంన్షన్ ఇస్తున్నట్లు యుపిఎస్ పేరుతో మోసం చేయడానికి సిద్ధమైందని విమర్శించారు.ఈ నిరసనలో మద్దతుగా పాల్గొన్న సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి కోట్లాదిమంది కార్మికులా హక్కు అయినటువంటి పెన్షన్ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంలో అనేక హామీలు ఇచ్చి పాత పెన్షన్ అమలు చేస్తామని మోసం చేస్తుంటే ఇప్పుడు కేంద్రంలో యుపిఎస్ పేరుతో రాష్ట్రాల మీద బలవంతంగా ఉద్యోగులకి నష్టం చేసే పెన్షన్ తీసుకురావడం కుట్రపూరిత నిర్ణయం అని దీనిపై ఉద్యోగ కార్మిక సంఘాలు దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రేపల్లె పాత తాలూకా కమిటీలా నాయకులు వి.సుబ్బారావు రాజభూషణం,రాజేష్, జి రవీంద్ర,రత్నబాబు, లక్ష్మణుడు,ఏలియా, వంగర. శ్రీనివాసరావు,నాగరాజు, డి.శ్రీనివాసరావు,రహేమతుల్లా, డివైఎఫ్ఐ సిఐటియు కెవి.లక్ష్మణరావు,కె.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు...

## అధికార పార్టీ నాయకుల కనుసన్నాల్లో పోలీస్ వ్యవస్థ -అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :**పోలీస్ శాఖలో పనిచేస్తున్న సీఐల బదిలీ ఉత్తర్వులు ఆగిపోవడం పై నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసారు రాజకీయాలకు సంబంధం లేకుండా స్వయం ప్రతిపత్తితో ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్ రక్షణ వ్యవస్థ అధికార పార్టీ నాయకులకు గులాంగిరి చేయడం సిగ్గు చేటని అలాంటి అధికారులు ఖాకి చొక్కా తీసి ఖాద్దరు చొక్కా వేసుకోవాలన్నారు నగరంలో కొందరి సీఐల పై ఎన్నో అభియోగాలు వస్తున్నా ఏళ్ల తరబడి అదే పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నా ఎందుకు వారి పై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు, సీఐల బదిలీ ఉత్తర్వులు ఇచ్చి మళ్ళీ ఆపడం పై ఉన్న మతాలబ్ ఏంటో కమీషనర్ గారు ఐజీ గారు సమాధానం చెప్పాలన్నారు గత ప్రభుత్వం హయాంలో కొందరు ఖాకీలు గులాబీ కండువా వేసుకున్న కార్యకర్తలగ పని చేసి ప్రభుత్వం మారగానే వారు కూడా పార్టీ పిరాయించినట్లు కాంగ్రెస్ నేతలకు గులాం గిరి చేస్తున్నారని అన్నారు, నిజామాబాదు నగరంలో పోలీస్ అధికారిగా పని చేయాలంటే ముందు కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇక్కడ రావాలా ఏంటి అని ఏద్దేవా చేసారు ఓ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ అన్ని శాఖల్లో తలదుర్చడం వల్లే ఈ తంతు అంత జరుగుతుందని మండిపడ్డారు పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు అపార నమ్మకం ఉందని కొందరు అధికారుల కారణంగా మొత్తం వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని అలాంటి వారు నిజామాబాదు నగరాన్ని వదిలి వెళ్లిపోవాలని సూచించారు, నగరంలో శాంతి భద్రతల పైన సామాన్యులకు న్యాయం చేసే అంశాల పైన దృష్టి పెట్టకుండా రాజకీయ నాయకులకు గులాంగిరి చేస్తానంటే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ



నిజామాబాద్ **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** జిల్లా కేంద్రంలోని సీతారాంనగర్ కాలనీలో గల అర్బన్ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రిలోని రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. మధుమేహం నిర్ధారణ, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు సంబంధించిన రాపిడ్ కిట్స్ ను పరిశీలించి, అన్ని సబ్ సెంటర్లు, పీహెచ్సీలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని వైద్యులను ఆరా తీశారు.రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారం రాథోడ్, డాక్టర్ అంజన తదితరులు ఉన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి...

-పదవి విరమణ పొందిన అధికారులను సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన సిపి...
-అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం....
-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం ఆగస్టు 30 జనం రిపోర్టర్ : పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని, పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఎం.సర్కార్ సబ్ ఇన్స్పెక్టర్. జన్నారం పోలీస్ స్టేషన్ 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 41 సంవత్సరముల 02 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. వి. శంకరయ్య హెడ్ కానిస్టేబుల్, మంథని పోలీస్ స్టేషన్ ,1993 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 31 సంవత్సరముల 15 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి, ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు మధు, సంపత్, సూపరింటెండెంట్ సంధ్య, సిసి పవన్ రాజ్, గౌస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దంపింగ్ యార్డును సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ ఆగస్టు 30 జనం రిపోర్టర్ :నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం శివారులో గల చెత్త డంపింగ్ యార్డును కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. యంత్రాల పనితీరును కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేశారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను తెలుసుకున్నారు. చెత్తను శుద్ధి చేసే ప్రక్రియలో పాల్గొంటున్న కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవసరమైన సేఫ్టీ కిట్లు అందించి వాటిని తప్పనిసరిగా వినియోగించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెత్తను సేకరించే సమయంలోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా తరలించాలని, ఈ మేరకు ప్రజలలోనూ అవగాహన పెంపొందింపజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

# తాటి ఆకుల గూడెం సర్పంచ్ జనసేన గ్రామ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం



జీలుగుమిల్లి ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటి ఆకుల గూడెం పంచాయతీ సర్పంచ్ వనమా రాంబాబు జనసేన గ్రామ ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం జరిగింది, స్థానిక పాఠశాల యందు వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు . ఈ సందర్భంగా సర్పంచ్ వనమ రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలవాటు చేసుకోవాలని అని అన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు తెలియజేస్తూ చెట్లు అంతరించిపోవడం వలన కాలుష్యం పెరిగే వర్షధారణ పై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. మనం బ్రతకడానికి గాలి నీరు వెలుతురు అవి చాలా ముఖ్యమైనవి అని సూచించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన గ్రామ ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు, బిజెపి నాయకులు గుడ్ల రాంబాబు, ఎనర్జీఎస్ సిబ్బంది, వెంకన్న బాబు, సీఐ బి వెంకటేశ్వరావు, ఎస్సై నవీన్ కుమార్, గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు,

# అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత....

-పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం....
-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్...



రామగుండం ఆగస్టు 30 జనం రిపోర్టర్ : రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ దేవాపూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. వెంకటరమణ రెడ్డి హెచ్ సీ 2105 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య వెంకట తులసి దేవి కి భద్రత ఎక్స్గ్రేషియా 7,98,320/- రూపాయల చెక్ ను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించి హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ అశోక్ కుమార్, సూపరింటెండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మెలో సత్యసాయి కార్మికులు




నార్పల ఆగస్టు 30 జనం రిపోర్టర్ : మండలంలోని బి. పప్పూరు సత్యసాయి నీటి సరఫరా కార్మికులు తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. శుక్రవారం రోజు మోకాళ్ళపై కూర్చొని ప్రభుత్వ వైఖరికి నిరసన వ్యక్తం చేశారు. తమకు 6 నెలలుగా వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీరాములు, నాగభూషణ, చంద్రమోహన్, నరసింహులు, పుల్లా నాయుడు, అంకన్న, వెంకటరమణ, ధనుంజయ, గంగాధర్ పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాక....

బి థర్మల్ విద్యుత్ కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం ఆగస్టు 30 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నియోజకవర్గంలోని జెన్కో విద్యుత్ కేంద్రం స్థానంలో నూతన 800మెగా వాట్ల విద్యుత్ కేంద్రం పునరుద్దరణ పనులను పరిశీలించుటకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేడు అనగా శనివారం విచ్చేస్తున్న సందర్భంగా బి థర్మల్ విద్యుత్ కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్ , నాయకులు అయోధ్య సింగ్ , జెన్కో ఎస్సీ విజేందర్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక స్టాక్ యార్డ్‌ల వద్ద గట్టి నిఘా పెట్టండి..

-ఇసుక సరఫరాలలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం..
-యార్డ్‌లలో టోకెన్లు లేని వాహనాలను గుర్తిస్తే సీజ్ చేయండి..
-కీసర స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్ సస్పెన్షన్.. జెసిబి కాంట్రాక్ట్ రద్దు..
-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ఇసుక సరఫరా విధానంలో అత్యంత పారదర్శకతను పాటించాలని స్టాక్ యార్డ్‌ల వద్ద గట్టి నిఘా పెట్టాలని ఎటువంటి అవకతవకలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, టోకెన్లు లేని వాహనాలు స్టాక్ యార్డ్‌లలో గుర్తిస్తే తక్షణమే స్వాదీనం చేసుకుని స్టాక్ యార్డ్ ఇన్‌చార్జులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇసుక సరఫరాపై రాష్ట్ర గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంలో మరింత పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటించడంతో పాటు ఇసుక సరఫరా పై నిరంతర నిఘా ఉంచాలన్నారు. కీసర, మ్యొగులూరు, చెవిటికల్లు, అనుమంచిపల్లి, పోలంపల్లి స్టాక్ పాయింట్ నుండి చేస్తున్న ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, ఇంటెలిజెన్స్, మైనింగ్ అధికారులు పూర్తి పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ యార్డ్‌ల వద్ద అక్రమాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలపై వాస్తవాలను పరిశీలించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారుల నివేదికల ఆధారంగా కీసర, మ్యొగులూరు స్టాక్ పాయింట్ ఇన్‌చార్జులను తక్షణమే సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు ఆయా స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్ చేస్తున్న జెసిబి మిషన్లకు సంబంధించిన కాంట్రాక్ట్‌ను రద్దు చేసి వారిని తొలగించాలన్నారు. స్టాక్ యార్డ్‌లలో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతో పాటు అన్‌లైన్‌లో ఉంచాలన్నారు. వెబ్‌సైట్లో రిజిస్టర్ అయిన వాహనాలకు మాత్రమే బుకింగ్ చేయాలని, ఇన్‌వాయిస్ లేని వాహనాలను స్టాక్‌పాయింట్ల వద్దకు అనుమతించవద్దని, టోకెన్లు లేకుండా ఇసుక నింపుతున్న వాహనాలను గుర్తిస్తే స్వాదీనం చేసుకుని చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ పాయింట్లలో ఎటువంటి ఆనధికార కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వస్తే ఎంతటి వారిన్కెన ఉపేక్షించేది లేదన్నారు. బుకింగ్ చేసుకున్న క్వాంటిటికి మించి అధికలోడ్ చేస్తున్నట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. అధిక లోడింగ్ చేసినట్లు గుర్తించిన 21 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎప్పటికప్పుడు ఇసుక వాహనాలను సమీపంలోని వే బ్రిడ్జిల ద్వారా తూకాన్ని సరిచూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ డా. సృజన అధికారులను ఆదేశించారు.

# హరితాంధ్ర కోసం అడుగేద్దాం పచ్చని భవితకు బాట వేద్దాం.

అమ్మ కోసం మొక్క (ఏక్ పెద్ మా కే నామ్) నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. సృజన.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఆగస్టు 30 జనం రిపోర్టర్ : పర్యావరణ పరిరక్షణ పదానికి కార్యరూపందాల్చేలా ఒక్కరు హరితాంధ్ర కోసం అడుగులు వేసి భవితకు పచ్చతోరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన పిలుపునిచ్చారు.వన మహోత్సవం 2024 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బిషప్ అజరయ్య బాలికల కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి. సృజన, శాసన సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు హాజరై విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణంలో సమతుల్యం లోపించడం కారణంగా అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కుంటున్నామన్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా అనేక సమస్యలను ఎదురుకోవలసి వస్తుందన్నారు. ముఖ్యంగా తుఫాన్, ఉప్పెన, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు జీవన విధానంలో వైవిధ్యమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మానవుని మనుగడ మరింత జఠిలమయ్యే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనమే మార్గమని గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటి రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దాలన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవం ద్వారా అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 30 వేలకు పైగా మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. తద్వారా అటవీ విస్తీర్ణన్నీ 33 శాతానికి పెంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిపై ఉన్న ప్రేమ గౌరవానికి గుర్తుగా ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా కాలుష్య రహిత భవిష్యత్తుకు దోహద పడినవారమవుతామన్నారు. పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటడమే ప్రధాన కర్తవ్యమన్నారు. 2025 మార్చి నాటికీ దేశ వ్యాప్తంగా 140 కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యంతో దేశ ప్రధానమంత్రి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి తల్లిపై ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగానికి గుర్తుగా ఒక మొక్కను నాటడం ద్వారా తల్లిని గౌరవించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు చెరువు గట్లు, కాలువ గట్లు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా విద్యార్ధిని విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.శాసన సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి సోపానమని వాతావరణ సమతుల్యానికి దోహదపడే చెట్లను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరు ఆసక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో మొక్కల ఆవశ్యకత ప్రయోజనాలను గురించి ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు వన మహోత్సవాన్ని నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగ పడటంతో పాటు జీవాలు, పక్షుల జీవనానికి మనుగడకు దోహదపడతాయన్నారు. ఆకర్షణీయమైన ప్రకృతి దృశ్యాలకు మూలమైన చెట్ల పెంపకంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని ఆయన కోరారు.జిల్లా అటవీ అధికారి కె. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు రానున్న కార్తీక మాసం వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 27 వేల 446 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం ఉందని ఇందులో ప్రస్తుతం 20 శాతం ఉన్న పచ్చదనాన్ని 30 శాతానికి పైగా పెంచాలనే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జీవన వైవిధ్యానికి మానవ ఆరోగ్యానికి కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ఒక చెట్టు పది ఎయిర్ కండిషన్ యూనిట్లతో సమానమన్నారు. చెట్లు నుండి వెలువడే సహజమైన గాలి చల్లదనానికి మించింది మరొకటి లేదన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై రాబోయే తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలన్నారు.అనంతరం విద్యార్థినులతో "ఆకుపచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడతానని పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తే ప్రతి నీటి బొట్టును సద్వినియోగపరుస్తానని చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ వనాలను నరకనని, నరకనివ్వనని విరివిగా మొక్కలు నాటుతానని మన ఊరూరా వాడవాడ ఇంటా బయటా అన్ని చోట్లా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి ఆంధ్రప్రదేశ్ పచ్చని తోరణంగా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తానని" ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొఖ్వాల్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ డా. ఎ. మహేష్, అటవీ శాఖ అధికారులు ఎం. సోమరాజు, ఎన్. భానుప్రకాష్, జి. దుర్గారావు, బి. సాయి శివకుమార్, ఎన్. నరసింహారావు, బిషప్ అజరయ్య కళాశాల కరస్పాండెంట్ టి. రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# శింగనమల సిఐ కౌలుట్లయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్



నార్పల, ఆగస్టు 30 జనం రిపోర్టర్ : సింగనమల మండల కేంద్రంలో సింగనమల సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కౌలుట్లయ్య గారిని శింగనమల పోలీస్ స్టేషన్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండమీద పల్లి కాయల రమణ యాదవ్, ప్రతాప్, జయరాం యాదవ్, రామన్న యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాల్ వీరనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫక్రుద్దీన్, బాలముని, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాపురం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమం...



చాట్రాయి, ఆగస్టు 30 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు,గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు భూభత్తులు చెన్నారావు, చీఫ్ మల్లేశ్వర రావు, టిడిపి నాయకులు మల్లికార్జునరావు, పర్వతాపురం బూత్ ఇంచార్జ్ ఉయ్యాల దిలీప్, పంచాయతీ కార్యదర్శి డి.ధనలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి



నార్పల **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** మండల వ్యాప్తంగా రేషన్ బియ్యం పంపిణీ అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు మండల ప్రజల నుండి వస్తున్నాయి. రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉందని ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. నార్పల మండలానికి ఎంతమంది కొత్తగా తహసిల్దార్లు వచ్చినను కార్యాలయానికే పరిమితం అవుతున్నారని, రేషన్ బియ్యం పంపిణీ ఎలా జరుగుతుందో పరిశీలించడం లేదని విమర్శలు వస్తున్నాయి. బియ్యం బండి ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దే బియ్యం పంపిణీ చేస్తారా, లేక స్టోర్ ల వద్ద బియ్యం పంపిణీ చేస్తారా అనే విషయం మండల తాసిల్దార్ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి సాకే. గంగాధర్ కోరారు.


# శివ సాగర్ ప్రాజెక్టులోకి మురుగునీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శివ సాగర్ ప్రాజెక్ట్ అనుసంధాన కాలువను, మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెటు దుకాణాల సముదాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహమ్మద్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ... ప్రజల నిత్య అవసరాలకు వికారాబాద్ మునిసిపాలిటీకి త్రాగు నీరు అందించే శివ సాగర్ ప్రాజెక్టులోకి మురుగు నీరు చేరి కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. భావితరాలకు ఎంతగానో ఉపయోగపడే ఇట్టి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. పూడూరు మండల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లోని గ్రామాల నుండి వచ్చే మురుగు నీరు ప్రాజెక్టు లోకి రావడం వల్ల జరిగే ప్రమాదాన్ని గుర్తించిన కలెక్టర్ మురుగు నీటిని కాలువల ద్వారా మళ్లించేందుకు చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుందర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు. మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెటును సందర్శించిన కలెక్టర్ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన చేపట్టి చిరు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.

# చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం 16వ వార్షిక మహాసభ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** మొయినాబాద్ మండల పరిధిలోని డ్వాక్ర పొదుపు సంఘాల వార్షికోత్సవ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ నెలలో కనీసం ఒకరోజు సంపాదన మహిళల పొదుపు చేయడం వల్ల వృద్ధాప్యంలో ఇతరుల పై ఆధారపడకుండా జీవితాన్ని స్వతంత్రంగా గడపగలిగే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఒక క్రమ పద్ధతిలో పొదుపు చేసే అవకాశమని అవిరిత, నిర్ణీత,సాధారణ పోదుపులు చేసుకునే,అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పొదుపు సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కార్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమం ...



నూజివీడు, **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం అటవీ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నూజివీడు ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ పి. వెంకట రమణ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు.. ఈ సందర్భంగా సిఐ రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకొని ప్రతి ఒక్కరూ వాతావరణ కాలుష్యం పెరగకుండా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లిశెట్టిజగదీష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పసుపులేటి జగన్ పాల్గొన్నారు..

# గిరిజన ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం..



కన్నాయిగూడెం **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** శుక్రవారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం లోని గిరిజన ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తుపాకులగూడెం లోని గిరిజన ప్రాథమిక పాఠశాల 2001-2002 వరకు నడిచిందని, అప్పుడు పని చేసిన ఉపాధ్యాయులు బదిలీల్లో వెళ్ళిపోతే అప్పటి నుంచి స్కూల్ క్లోజ్ చేయబడినదని తెలిపారు. ఇక్కడి పిల్లలు పక్కనే ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతునందున గ్రామస్తులు మా గ్రామంలో పాఠశాల కావాలని కోరారని అందుకే పక్కనే ఉన్న స్కూల్ నుండి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి పాఠశాల కొనసాగిస్తున్నమని మంత్రి తెలిపారు. పాఠశాల భవనం నకు పెయింటింగ్ వేయించాలని, కిటికీలకు మెష్ ఏర్పాటు చేయించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. నూతనంగా టాయిలెట్ కట్టించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కె. సత్య పాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎం. ఈ. ఓ., తదితరులు పాల్గొన్నారు.

# చుక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన మంత్రులు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల పరిధిలోని తుపాకులగూడెం లోని చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ సమీక్ష సమావేశానికి విచ్చేసిన నీటి పారుదల మరియు ఆయాకట్టు అభివృద్ధి శాఖల మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మరియు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు పంచాయతీ శాఖ, శిశు సంక్షేమశాఖల మంత్రివర్యులు ధనసరి అనసుర్య (సీతక్క) ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి స్వాగతం పలికిన అనంతరం సమీక్ష సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం మంత్రితో మరియు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో కలిసి చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతలు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలను పరీలించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సమీక్షలో మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కోణాలచలం కెనాల్ మరమ్మతు చేస్తే నా వర్ధన్నపేట నియోజకవర్గానికి 3వేల ఎకరాల ఆయాకట్టుకు నీళ్లు అందుతాయి అని మంత్రికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విజ్ఞప్తి చేయటం జరిగింది ఈ సమీక్ష సమావేశంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవరెడ్డి, హనుమామండ్ల యశ్వసిని ఝాన్సి రెడ్డి, భూక్యా మురళీ నాయక్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రారామ్ రెడ్డి, నీటి పారుదల ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీరింగ్ చీఫ్ అనిల్ నీటి పారుదల అధికారులు, కలెక్టర్లు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# డైట్ అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలి..!!

## అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** వికారాబాద్ లోని డైట్ కళాశాలలో నిర్వహించిన అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. అతిథి అధ్యాపక ఎంపికలో అవకతవకలు జరిగాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, న్యాయ నిర్ణేతల పక్షపాత వైఖరి బంధుప్రీతితో జరిగిందని పేర్కొంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన డెమో ఆధారంగా ఈ ఎంపిక చేస్తున్నట్లు తెలిపిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభను గుర్తించకుండా పక్షపాత వైఖరి అవలంభించారని అన్నారు. ప్రతిభగల అభ్యర్థులకు అన్యాయం చేస్తూ న్యాయ నిర్ణేతలు వారి బంధువులకు ఇప్పించుకున్నారని ఆరోపించారు. దీని ద్వారా ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు సరైన బోధన జరగదని అన్నారు. తద్వారా వారు విద్యార్థులకు బోధించే పాఠాలలో కూడా నాణ్యత లోపించి అనేకమంది జీవితాలు నాశనం అవుతాయన్నారు. సమాజానికి నష్టం కలిగించే ఈ ప్రిన్సిపల్ న్యాయ నిర్ణేతలు చేపట్టిన ఎంపికను వెంటనే రద్దుచేసి తిరిగి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే.సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ టి. నరసాపురం కూటమి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం



టి .నరసాపురం **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ లో వన మహోత్సవ కార్యక్రమం కూటమి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నాటడంతో పాటు వాటి సంరక్షణ కొరకు కూడా చర్యలు తీసుకోవాలనిఅన్నారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటాలని మొక్కలు మనకు అవసరమైన ప్రాణవాయువుని ఇస్తామని పర్యావరణాన్ని కాపాడతాయని మానవాళి అభివృద్ధిలో మొక్కలు ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం , జనసేన మండల అధ్యక్షులు అడప నాగరాజు, ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్, నవీన్, సంబంధిత అధికారులు, గ్రామస్థులు కూటమి నాయకులు పాల్గొన్నారు,

# చెన్ గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేయాలి.!!

## దళితయువకుని పై దాడి చేసిన అగ్రకుల పెత్తం దారుల పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** దలితునిపై దాడిచేసి చంపేందుకు ప్రయత్నించినా అగ్రకుల పెత్తం దారులు రవీందరెడ్డి,నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టులు చెయ్యాలి. దళిత యువకులని అవమానం చేసి,అగ్రకులస్తుల కు వత్తాసు పలుకుతున్న చెన్ గోముల్ ఎస్సై మధు సూదన్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని ఈ రోజు (కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం) కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చి కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూలి.....ఈ నెల 18వ తేదీన మదారం ప్రవీణ్ తన పొలం పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వస్తుండగా దారిలో (వాగులో) వస్తుండగా ప్రవీణ్ అనే దళిత యువకుని అడ్డగించి రెడ్డి అగ్రకులస్తులు మాదిగ లంజకొడుకా ఆగురా అని కులం పేరుతో దుశించి పాత కేస్ లో రాజి కావాలి.లేదా చంపేస్తాము అంటూ బూతులు తిడుతూ కట్టెలతో రాల్లతో చెప్పులతో కొట్టి చంపడానికి ప్రయత్నించినా అగ్రకుల రెడ్డిల పై కేసులు నమోదు చెయ్యాలని అని చెన్ గోముల్ (పూడూరు) పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చిన కానీ,13 రోజులు గడుస్తున్న రెడ్డిలపై కేసులు పెట్టకుండా దలితునిపై అక్రమ కేసులు పెట్టీ,దళిత యువకులని అవమాన పరిచి,జైలుకు పంపిన ఎస్సై మధుసూదన రెడ్డి ని సస్పెండ్ చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టులు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేచేశారు. అదేవిదంగా దళితులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించకుండా అగ్రకుల రెడ్డిలకు వత్తాసు పలుకుతూ దళితులని బెదిరించిన (పూడూరు మండలం) చెన్ గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి "మరియు దళితులపై దాడి చేసిన వ్యక్తుల పై ఎస్సీ ఎస్టీఅట్రాసిటీ కేసు పెట్టి డిమాండ్చేస్తున్నాము.లేనిచో ఎస్పీ ఆఫీస్ ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా వ్యాపితంగా దళితులందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని కెవిపిఎస్ జిల్లా కమిటీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మహిపాల్ మాదారం ప్రవీణ్,రాములు, జహంగీర్,బాయిండ్ల నర్సిములు,మాదారం చిన్నయ్య, మేడిపల్లి సదానందం, కొత్త యాదయ్య,పరిగి. రాఘవేందర్, మాదారం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో పారిశుద్ధ్య పనులపై అసంతృప్తి:జనసేన పార్టీ మండల కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు



రాజవొమ్మంగి, **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని రాజవొమ్మంగి మండల జనసేన పార్టీ కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు ఆరోపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టకుండా కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహించారని తెలిపారు ఈ విషయంపై బొదిరెడ్డి త్రిమూర్తులు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం అబ్బాయి దొర ను వివరణ కోరగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలుపుతూ ఫారెస్ట్ స్టాఫ్ అందరికీ జ్వరాలు,వర్షాలు కారణంగా పారిశుద్ధ్యం పనులు చేయలేకపోయామని,పెద్ద మొక్కలు కూడా మాకు ఎక్కడ దొరకలేదని చెప్పి ఫోన్ మధ్యలోనే కట్ చేశారని వాపోయారు ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన రేంజ్ ఆఫీసర్ అబ్బాయి దొర పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఆయన వెంట జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట సత్య అప్పారావు ఉన్నారు

# రాచన్నగూడెం కూటమి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం



జీలుగుమిల్లి **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాచన్న గూడెం గ్రామంలో కూటమి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం జరిగింది, గ్రామంలో సచివాలయ ఆవరణలో వన మహోత్సవంలో పాల్గొని ఈ కూటమి నాయకులు మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేస్తూ ప్రతి శుభకార్యానికి మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే చెట్లు నరికిన తర్వాత వెంటనే మొక్కలను నాటాలని అని అన్నారు. గాలి నీరు వెలుతురు ఎంతో అవసరమని తెలియజేశారు. కార్యక్రమంలో వీరంకి వెంకటేశ్వరావు జనసేన ప్రధాన కార్యదర్శి, బోడపాటి వెంకటేశ్వరావు జనసేన గ్రామ ప్రెసిడెంట్, కొప్పుల కార్తీక్, జనసేన వైస్ ప్రెసిడెంట్, గొడుగుల కిరణ్, గ్రామ సెక్రెటరీ జనసేన, నట్టి మహేశ్వరరావు, జనసేన నాయకులు, వీరమల్ల శ్రీను కొండ, జనసేన నాయకులు, సర్పంచ్, సున్నం వరలక్ష్మి, బత్తుల ప్రశాంత్, వనమా వెంకటేశ్వరరావు, మండల పార్టీ సెక్రెటరీ, ఎంపీటీసీ ఉదయ్, మండల తెలుగు యువత సెక్రటరీ దాము, బీసీ సెల్ ప్రెసిడెంట్ తోట పండు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పులి మేళ శివాజీ, కూటమి నాయకులు పాల్గొన్నారు,

# జాతీయ రహదారిపై కూర్చొని నిరసన తెలిపిన రైతు..



నార్పల, **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** సింగనమల మండల పరిధిలోని మరువ కొమ్మ వద్దజాతీయ రహదారిపై కూర్చొని తనకు న్యాయం చేయాలని నిరసన తెలిపిన రైతు విజయ భాస్కర్ రెడ్డి. తన పొలం వద్ద జాతీయ రోడ్డు నిర్మాణ గుత్తేదారులు మోరి నిర్మించడంతో కొండపై నుంచి వస్తున్న నీరు చెరువులోకి వెళ్లకుండా తన తోటలోకి వస్తుందని... గతంలో తన తోట పక్కనే ఉన్న చిన్న కాలువను కొందరు మట్టితో పూడ్చి వేశారని. రెవిన్యూ అధికారులు . రోడ్డు నిర్మాణ సంస్థ అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన తనకు న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదని అందుకే రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై దాదాపు గంట కు పైగా నిరసన చేయడంతో ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగింది. ధర్నా అనంతపురం నుంచి తాడిపత్రి కి వెళు ్ళ జాతీయ మార్గంలో కావడంతో దాదాపుగా రెండు వైపులా కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న సింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య తన సిబ్బందితో కలిసి వెంటనే ధర్నా స్థలానికి చేరుకొని రైతు విజయభాస్కర్ రెడ్డికి నచ్చచెప్పి ధర్నాను విరమింపచేశారు.

# నూతనంగా మోమిన్ పెట్ బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నవీన్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** మోమిన్ పెట్ కు నూతనంగా సిఐ బాధ్యతలు స్వీకరించిన కె నవీన్ కుమార్ వికారాబాద్ జిల్లా ఎస్పీకి మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఉన్న సిఐ ఆంజనేయులు బదిలీపై వెళ్ళినాడు ఆయన స్థానంలో ఐ జి పి కార్యాలయం నుండి సిఐగా నూతనంగా కె నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనం మాట్లాడుతూ మోమిన్పేట్ సర్కిల్లో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రజలందరికీ సరియైన న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.

# బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను ఈవీఎంల గిడ్డంగికి తరలించాలని..!!

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు...!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :**శుక్రవారం మార్కెట్ యార్డులో చేవెళ్ల పార్లమెంటరీకి సంబంధించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల సీళ్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో తెరిచారు. వికారాబాద్, తాండూర్, పరిగి శాసనసభ నియోజకవర్గాల బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లను జాగ్రత్తగా పట్టణ కేంద్రంలోని ఈవీఎంల జిల్లా గిడ్డంగికి తరలించి భద్రపరచాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీవోలు వాసు చంద్ర, శ్రీనివాసరావు, తహసిల్దార్ లు లక్ష్మీనారాయణ, తారా సింగ్, ఆనంద్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నయామత్ అలీ లు ఉన్నారు.

# పి. అంకంపాలెం గ్రామము లో వన మహోత్సవ కార్యక్రమం



జీలుగుమిల్లి **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామపంచాయతీలో సచివాలయం కార్యాలయం దగ్గర వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు పంపిణీ మరియు సచివాలయం దగ్గర మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపిటిసి, నాలి శ్రీను, మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి వాతావరణం ఆక్సిజన్ అటవీ సంపద కలిగి ఉంటుందని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చిర్రి బాలరాజు ఆసియా సాధనకై ఈ మహా కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టటం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఉన్నత అధికారులు గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# భారత్‌లో విక్రయానికి వచ్చిన కాగ్నిజెంట్ ప్రధాన కార్యాలయం..




టెక్ సంస్థ కాగ్నిజెంట్ భారత్‌లోని తన ప్రధాన కార్యాలయాన్ని అమ్మకానికి పెట్టింది. చెన్నైలోని ఒక్కియం తొరాయ్‌పక్కంలోని ఈ బిల్డింగ్ ను దాదాపు 20 ఏళ్లుగా ఆ సంస్థ హెడ్ ఆఫీస్‌గా ఉపయోగిస్తుంది. ఐటీ కారిడార్‌లోని దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నాలుగు లక్షల చదరపు అడుగుల ఈ కార్యాలయం విలువ కనీసం 750 800 కోట్ల రూపాయల మధ్య ఉంటుందని రియల్ ఎస్టేట్ సంస్థల అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయ స్థిరాస్తి సేవలందించే సంస్థ జేఎల్‌ఎల్‌కు దీని విక్రయ బాధ్యతలను అప్పగించినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనం ప్రచురణ చేసింది.

## జెడ్ ప్లస్ సెక్యూరిటీని నిరాకరించిన శరద్ పవార్

కాగా, ఇప్పటికే జేఎల్‌ఎల్ సంస్థ భాష్యం గ్రూప్, కాసగ్రాండ్ సంస్థలతో పలు దఫాల చర్చలు జరిపింది. కానీ, డీల్ ముందుకు సాగకపోవడంతో.. దీనిపై ఇటు కాగ్నిజెంట్ అటు జేఎల్‌ఎల్ ఎలాంటి కామెంట్స్ చేయలేదు.. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మాత్రం సాఫ్ట్‌వేర్ సంస్థ ఈ ఆఫీసును ఖాళీ చేసే అవకాశం ఉంది. జీఎస్‌టీ రోడ్డులోని తంబారం సమీపంలోని సరికొత్త ప్రధాన కార్యాలయం అప్పటికల్లా అందుబాటులోకి వస్తుందని కాగ్నిజెంట్ భావిస్తున్నారు. అయితే, కాగ్నిజెంట్ చెన్నై నగరంలోని తన కార్యకలాపాలను ఎంఈపీజెడ్, షోలింగనల్లూర్, సిరుసేరిలోని మూడు భవనాల్లో ఏకీకృతం చేస్తున్నట్లు తెలిపింది. ఇక్కడ డీఎల్‌ఎఫ్, సెయింట్ మేరీస్ రోడ్డులోని ఆఫీస్ లీజులను వదిలేసింది.

# సచివాలయాలనుండి మాతృ శాఖలకు ఉద్యోగులు

గ్రామాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, మహిళా పోలీస్, డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్ 5), గ్రామ రెవెన్యూ అధికారి, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసి స్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఫిషరీస్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. పట్టణాల్లోని సచివాలయాల్లో వార్డ్ వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్, అడ్మిస్ట్రేటివ్, మహిళా పోలీస్, ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్, ఎమెనిటీస్, శానిటేషన్ అండ్ ఎన్విరాన్ మెంట్, రెవెన్యూ, హెల్త్ కార్యదర్శులు, ఎనర్జీ అసిస్టెంట్‌లు ఉన్నారు. వీరి సర్వీసు రిజిస్టర్లు వగైరా ఆయా డిపార్టుమెంట్ల పరిధిలోనే ఉంటాయి. అయితే రూరల్ ప్రాంతాల్లో ఇంజనీ రింగ్ అసిస్టెంట్, హార్టికల్చర్, ఫిషరీష్ అసిస్టెంట్‌లను మాతృ శాఖలకు పంపించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఎనర్జీ అసిస్టెంట్లు సచివాలయాల్లో పనిచేయడం లేదు. దీంతో వీళ్లు విద్యుత్‌శాఖలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఇక వార్డు సచి వాలయాల్లో అడ్మిన్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, సంక్షేమ కార్య దర్శి, శానిటేషన్ కార్యదర్శి, ఏఎన్ఎం, మహిళా సంరక్షణ కార్యదర్శులను కొనసాగిస్తారు. మిగిలిన వారిని మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖకు అప్పగిస్తారు. సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్/హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ సర్వేయర్ అసిస్టెంట్, పశు సంవర్ధక సహాయకుల పోస్టులను ఇకపై రద్దు చేయనున్నారు. వారిని క్లస్టర్ విధానంలో మాతృశాఖల అధీనంలోకి తీసుకెళ్తారు.

# మేనేపల్లి కలాన్ గ్రామంలో పశువుల తొట్లను శుభ్రం చేస్తున్న అధికారులు..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండలం మీనేపల్లి కలాన్ గ్రామంలో పశువుల తొట్టిని శుభ్రం చేయిస్తున్న అధికారులు. మరియు గ్రామస్తులు గ్రామంలోని యువతి యువకులకు అన్నదానం కావాలంటే పశువులు అవసరం ఎందుకనగా భూమి ఉన్నది గొప్పతనం కాదు కూరగాయలు పండ్లు పువ్వులు ఆకుకూరలు రైతుల పండించే పంటలకు కావలసినవి పశువులు వాటితోనే భూమి లో పంటలు పండాలంటే గడ్డి గోదాము చానా ఉంది కాబట్టి వాటిని తొలగించడానికి పనిముట్లతో పంటను శుభ్రం కావాలంటే పశువులు కావాలి అందుకు వాటికి నీళ్లు కావాలి కాబట్టి గ్రామంలోని నీళ్ల తొట్లు గతంలో నిర్మించి ఉన్నాయి అందులో చెత్త చెదారంతో నీసు బట్టి పూర్తిగా తొట్లు పెంటకుప్ప లాగిన్ తయారైనవి అందుకు వాటిని గ్రామంలోని యువకులు నాయకులు అందరు కలిసి తోటను శుభ్రం చేసి నీళ్లు నింపడం జరిగింది. తొట్లను శుభ్రం చేయడానికి అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించారు కాబట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు మేనేపల్లి గ్రామస్తులు ఇలాగే ఈ ఒక్క గ్రామంలో కాదు ప్రతి గ్రామంలో కూడా తొట్లు ఉన్నాయి వాటిని ప్రతి ఒక్కరు శుభ్రం చేసి పశువులకు నీళ్లు అందించే విధంగా యువజన సంఘాల నాయకులు గ్రామస్తులు అందరూ అందించాలని వారు తెలిపారు.

# దర్భగూడెం గ్రామంలో కూటమి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం ముఖ్యఅతిథి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జీలుగుమిల్లి **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ధర్భగూడెం గ్రామం లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహించాలని ఆయన అన్నారు, అనంతరం భూలక్ష్మి అమ్మవారి దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు, అలాగే జనసేన పార్టీ దిమ్మను ఆవిష్కరించారు, సచివాలయం దగ్గర మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు,వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ పాల్గొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అధికారులతో మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# ఘనంగా ధనుశ్రీ పుట్టినరోజు వేడుకలు




బాపట్ల జిల్లా **ఆగస్టు 30 జనం రిపోర్టర్ :** వేమూరు మండలం కోడిపర్రు గ్రామంలోని వారి స్వగృహం లో కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందూరి కార్తీక్ స్వర్ణలత ల ముద్దుల కుమార్తె ధనుశ్రీ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి మొదట ఏర్పాటు చేసిన ప్రార్థన కూడికలో ఏ ఈ ఎల్ సి సెక్రటరీ చిన్నం కిషోర్ బాబు, స్థానిక పాస్టర్ టి రవిప్రసాద్, గ్రామ ప్రజలు పిల్లల మధ్య తల్లితండ్రులు డాక్టర్ కార్తీక్ స్వర్ణలత సమక్షంలో ధనుశ్రీ కేక్ కట్ చేసింది. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ రవిప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ కార్తీక్ స్వర్ణలత ల కుమార్తె ధను శ్రీ పుట్టినరోజు వేడుక సందర్భంగా చిన్న పిల్లలు కు అవసరం అయ్యే పెన్నులు బహుమతిగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ కార్తీక్ స్వర్ణలత ల మంచి సేవా గుణంతో పెరగాలని పెద్దయ్యాక మంచి చదువు, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నం కిషోర్ బాబు మాట్లాడుతూ ఎంతో మందికి మంచి చెయ్యాలనే ఉదేశ్యంతో కార్తీక్ ఫౌండేషన్ ను స్థాపించి పేదలకు ఎ సహాయం కావాలని అడిగిన కాదనకుండా చేస్తున్నటువంటి కార్తీక్ స్వర్ణలత ల కుమార్తె ధనుశ్రీ కూడా ఇలాగే మంచి సేవా స్ఫూర్తితో ఎదగాలని దివిస్తూ, ధనుశ్రీ పుట్టినరోజు వేడుకకు నన్ను ఆహ్వానించిన కార్తీక్ స్వర్ణలత లకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోడా కార్తీక్ స్వర్ణలత ల కుటుంబ సభ్యులు మరియు, పాస్టర్ టి రవిప్రసాద్, చిన్నం కిషోర్ బాబు గ్రామంలోని ప్రజలు పిల్లలు పాల్గొన్నారు.



## పసుపు, కుంకుమ, చీరలు అందజేత

పిఠాపురం : శ్రావణ మాసం చివరి శుక్రవారం పిఠాపురంలోని శక్తిపీఠం శ్రీ పురూహూతిక అమ్మవారి ఆలయంలో సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులకు స్థానిక శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత ఖర్చులతో పంపిన పసుపు, కుంకుమ, చీరలు అందజేశారు. పవన్ కళ్యాణ్ తరపున ఆయన వదిన, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సతీమణి పద్మజ, శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులందరికీ పసుపు, కుంకుమ, చీరలు కానుకగా అందజేశారు. పద్మజ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, బొట్టు పెట్టి మరీ సారె అందచేశారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. పిఠాపురం ఆడపడుచులతో కలిసి పద్మజ వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో ఘనంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాల నేపథ్యంలో ఉదయం 5 గంటల నుంచే పురూహూతిక అమ్మవారి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. వందాలాదిగా తరలివచ్చి భక్తి శ్రద్ధలతో వ్రతమాచరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మూడు బ్యాచ్ లు గా వ్రతాలు నిర్వహించే విధంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి భవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఆడపడుచులకు పవన్ గిఫ్ట్.



## ఆడపడుచులకు పవన్ గిఫ్ట్. పసుపు, కుంకుమ, చీరలు అందజేత

పిఠాపురం : శ్రావణ మాసం చివరి శుక్రవారం పిఠాపురంలోని శక్తిపీఠం శ్రీ పురూహూతిక అమ్మవారి ఆలయంలో సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులకు స్థానిక శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత ఖర్చులతో పంపిన పసుపు, కుంకుమ, చీరలు అందజేశారు. పవన్ కళ్యాణ్ తరపున ఆయన వదిన, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సతీమణి పద్మజ, శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులందరికీ పసుపు, కుంకుమ, చీరలు కానుకగా అందజేశారు. పద్మజ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, బొట్టు పెట్టి మరీ సారె అందచేశారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. పిఠాపురం ఆడపడుచులతో కలిసి పద్మజ వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో ఘనంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాల నేపథ్యంలో ఉదయం 5 గంటల నుంచే పురూహూతిక అమ్మవారి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. వందాలాదిగా తరలివచ్చి భక్తి శ్రద్ధలతో వ్రతమాచరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మూడు బ్యాచ్ లు గా వ్రతాలు నిర్వహించే విధంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి భవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పురూహూతిక అమ్మవారి ఆశీస్సులు

అంతకు ముందు పద్మజ పురూహూతిక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో తలపెట్టిన సామూహిక వరలక్ష్మి వ్రత పూజలకు అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. వ్రతమాచరించే ఆడపడుచులందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పురూహూతిక అమ్మవారి ఆశీస్సులు

అంతకు ముందు పద్మజ పురూహూతిక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో తలపెట్టిన సామూహిక వరలక్ష్మి వ్రత పూజలకు అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. వ్రతమాచరించే ఆడపడుచులందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీ బాత్రూమ్ లో కెమెరా.. 300 ల ఫోటోలు, వీడియోలు లీక్..

కీలక ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు..

మహిళల భద్రత పెనుసవాల్ గా మారిందని చెప్పుకొవచ్చు. ప్రతిరోజు కూడా దారుణ ఘటనలు వెలుగులోకి వస్తునే ఉన్నాయి.కోల్ కతా ఘటన మరువక ముందే మహారాష్ట్రలో స్కూల్ లో నాలుగేళ్ల చిన్నారులపై స్వీపర్ అత్యాచారాని పాల్పడిన ఘటన బైటపడింది. ప్రతిరోజు కూడా మహిళలు, అమ్మాయిలపై దారుణాలు జరుగుతునే ఉన్నాయి. సుప్రీంకోర్టు సీరియస్ అయిన రాష్ట్రపతి స్పందించిన కూడా దారుణాలు మాత్రం ఆగడంలేదు. ఒక రూపంలో కాకుంటే.. మరోక రూపంలో మహిళలు, అమ్మాయిలు వేధింపులకు గురౌతునే ఉన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే దేశంలో మహిళలపై దారుణాలను కంట్రోల్ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భయ, పోక్సో వంటి కఠిన చట్టాలు తీసుకొచ్చాయి. అయిన కూడా కామాంధులు మాత్రం తమ ప్రవర్తన మార్చుకొవడంలేదు. ఇంట్లో నుంచి బైటకు వెళ్లిన మహిళలు తిరిగా జాగ్రత్తగా ఇంటికి వచ్చేవరకు కూడా భరోసా లేదని ప్రస్తుతం చోటు చేసుకుంటున్న ఘటనలను బట్టి చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఒక ఘటన ప్రస్తుతం వార్తలలో నిలిచింది.

## పూర్తి వివరాలు..

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో లేడీస్ బాత్రూమ్ లో కెమెరా ఉన్నట్లు కొంత మంది అమ్మాయిలు గుర్తించారు. వెంటనే వారు తమ తోటి విద్యార్థినులకు చెప్పారు. ఈ క్రమంలో నిన్న రాత్రి నుంచి ఈ ఘటనపై అమ్మాయిలు కాలేజీలో పెద్దఎత్తున నిరసనలు తెలియజేస్తున్నారు. దీంతో విద్యార్థినుల కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు నేతలు కాలేజీకి చేరుకున్నారు. ఈ ఘటనపై నిన్నటి నుంచి కూడా నిరసనలు మిన్నంటాయి. ఈ ఘటనలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న యువకుడు విజయ్ ప్రమేయం ఉందని విషయం బైటపడింది. పోలీసులు రంగంలోకి దిగి.. విజయ్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో విజయ్.. హిడెన్ కెమెరాల ద్వారా వీడియోలు, ఫోటోలను తన ల్యాప్ టాప్ లలో డౌన్ లోడ్ చేసుకుని అమ్ముకుంటున్నట్లు కూడా విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా.. నిందితుడు విజయ్ కు మరో యువతి కూడా సహాయం చేసినట్లు కూడా పోలీసుల విచారణలో



బైటపడింది. ఇదిలా ఉండగా.. ఇప్పటి వరకు దాదాపుగా.. 300 ఫోటోలు, వీడియోలు అతను విక్రయించినట్లు కూడా ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఈ క్రమంలో కాలేజీలో ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. నిందితులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని కూడా విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ సీరియస్ అయ్యారు. వెంటనే.. మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. దీని వెనుక ఎవరు ఉన్న వదిలే ప్రసక్తిలేనది కూడా చంద్రబాబు సీరియస్ అయ్యారు. కాలేజీలో ఇలాంటి ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రహస్య కెమెరాల వ్యవహారంపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కళాశాలలో నిన్న జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాలికల హాస్టల్‌లో ఎలాంటి రహస్య కెమెరాలనూ గుర్తించలేదని పోలీసులు చెబుతున్నారు. ఇప్పటికే నిందితుడు విజయ్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. అరగంటలో మూడు ఫోన్ కాల్స్.. కోర్టులో షాకింగ్ నిజాలు చెప్పిన కుటుంబీకులు.. ఎవరు చేశారో తెలుసా..? నిందితుల ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను విద్యార్థులు, కాలేజీ స్టాఫ్ ఎదురుగా పరిశీలించారు. అమ్మాయిలు ఈ సమస్య గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. తప్పు చేసిన వారిని గుర్తించి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.మరోవైపు విద్యార్థులు,రాత్రి నుంచి నిరసలను తెలియజేస్తున్నారు. సెల్ ఫోన్ టార్చ్ లైట్ పట్టుకుని రాత్రి నుంచి వియ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ ఘటన ప్రస్తుతం ఏపీలో పెనుదుమారంగా మారిందని చెప్పుకొవచ్చు.

# జగన్ కి బాగా అర్ధమవుతోందా ?

జగన్ కి రాజకీయం కొత్త కాదు. ఆయన ఇంట్లోనే రాజకీయం ఉంది. పైగా ఆయన గత పదిహేనేళ్ళుగా రాజకీయాల్లో ఉన్నారు. అయినా సరే ఏదో కొత్తగా రాజకీయాలు చేయాలని జగన్ ఎందుకు అనుకుంటున్నారో అర్ధం కాదు, రాజకీయాల్లో ఎపుడూ అవకాశవాదానిదే పెద్ద పీట. ఆ విషయం మరచి తాను పదవి ఇస్తే నమ్ముకుని ఉంటారు అనుకుంటే పొరపాటే అని జగన్ కి ఎన్నో సార్లు ఎన్నో సంఘటనలు చెబుతున్నా ఇంకా తత్వం అర్ధం కాలేదా అన్నది చర్చగా ఉంది. జగన్ తన రెక్కల కష్టంతో 2014లో 67 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుంటే వారిలో 23 మందిని అప్పటికి టీడీపీ లాగేసింది. జగన్ మాత్రం అధికారంలోకి వచ్చాక తాను అలాంటి పనులు చేయను అని ఒట్టు పెట్టారు. సరే టీడీపీ నుంచి ఒక నలుగురు జనసేన నుంచి ఒకరు ఎమ్మెల్యే వచ్చి అనుబంధంగా కూర్చుకున్నారు. అప్పటికి సంతోషం ఏమిటి అంటే వారికి జగన్ ఏనాడూ కండువాలు కప్పలేదు. ఇక జగన్ టీడీపీ ఎమ్మెల్సీలను ఎవరినీ ఆకర్షించాలని ప్రయత్నం చేయలేదు. కానీ మూడేళ్ల తరువాత మండలిలో వైసీపీ బలం పెరిగింది. ఇపుడు మెజారిటీ ఉంది. ఒక విధంగా చూస్తే వైసీపీకి ఇదే పెద్ద దిక్కుగా ఉంది. అలాగే రాజ్యసభలో పదకొండు మంది ఎంపీలు ఉన్నారు. వీరిని చూసుకుని జగన్ బలం గా ఉన్నారని అనుకోవచ్చు. కానీ సరిగ్గా ఇక్కడే అవసరం అవకాశం కలసి రాజకీయం చేస్తాయని జగన్ ఎందుకు ఊహించుకోలేక పోయారో అర్ధం కాదు. రాజకీయాల్లో అవసరాలతో అవకాశాలు ఏర్పడతాయి వాటిని వాడుకున్న వారే రాజకీయం నేర్చిన వారు. అంతే తప్ప మడి కట్టుకుని కూర్చున వారు కారు. ఇది నయా నీతి ఏ మాత్రం కాదు, ఇప్పటికి మూడు వేల సంవత్సరాల క్రితం చాణక్యుడే చెప్పిన రాజనీతి. రాజకీయం ఇలాగే ఉంటుంది. ఇది ఒక ఆట. అవతల వారు ఇదే నియమంతో ఆడుతున్నపుడు ఇవతల వారు కూడా అలాగే రాజకీయం ఆట ఆడాలి. లేదు మేము వేరే పద్ధతిలో ఆడతామని అంటే తల బొప్పి కడుతుంది. ఏపీలో జరుగుతున్నది ఇదే. జగన్ అధికారంలోకి వచ్చాక సొంత సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేశారు అన్న విమర్శలు ఉన్నాయి. అదే విధంగా సామాజిక సమీకరణలు అని కొత్త ప్రయోగాలు చేశారు. విధేయతకు పెద్ద పీట అని కొందరిని అందలాలు ఇచ్చారు. మరికొందరికి కాంబినేషన్ బాగుంటుందని అనుకుని చాన్స్ ఇచ్చారు. ఇపుడు వారే జగన్ కి



పార్టీకి వెన్నుపోటు పొడిచి పోతున్నారు. జగన్ వారికి ఏమీ తక్కువ చేయలేదు, ఆ సంగతి వారికి కూడా తెలుసు. కానీ ఇపుడు జగన్ వారికి ఏమీ చేయలేరు. పార్టీ ఘోరంగా ఓడింది. అందుకే వారు వేరే అవకాశాలు చూసుకుంటున్నారు. ఇందులో వారిని తప్పు పట్టాల్సిన అవసరం అయితే లేదు. ఎందుకంటే ఇదే రాజకీయం కాబట్టి. ఎవరికి పదవులు ఇచ్చినా ఇలాగే పోతారు. అలాగని ఎవరికీ పదవులు ఇవ్వకూడదని కాదు, ఇచ్చేటపుడు అన్నీ చూసుకోవాల్సి ఉంది. అంతే కాదు నేను ఇచ్చాను వారు ఆనందంగా ఉన్నారు అని జగన్ అనుకోవచ్చు. కానీ అప్పట్లో జగన్ సీఎం గా ఉండడం వల్ల వారు నోరు మెదపకపోయినా వారు కోరుకున్న పదవి దక్కలేదు అన్నది ఇపుడు బయటపెడుతున్నారు. అదే సాకుగా చూపించి వారు పార్టీ గోడ దాటుతున్నారు. నిజానికి జగన్ 2014 ఎన్నికల్లో ఓడిన ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ కి ఎమ్మెల్సీ ఇచ్చారు. 2019లో అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాటు ఉప ముఖ్యమంత్రిగా చాన్స్ ఇచ్చారు. కానీ ఆయనకు ఇంకా కోరికలు ఉన్నాయి. రాజకీయాల్లో అలాగే ఉంటాయి. వాటిని అధినేత అర్ధం చేసుకోవాలి. బుజ్జగించే ప్రయత్నం అయినా చేయాలి. కానీ నేను ఇచ్చేశాను కదా అని ఊరుకుంటే అలాగే ఆళ్ళ లాగ బయటకు వెళ్తారు. మోపిదేవి వెంకట రమణ వైఎస్సార్ హయాం నుంచి వైసీపీలో ఉన్నారు. ఆయన కూడా పార్టీ మారిపోయారు. కారణం ఏమిటి అంటే ఆయనకు కూడా వేరే కోరికలు ఉన్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో ఉండాలని ఆయన భావించి ఉండొచ్చు. ఏది ఏమైనా ఇపుడు వైసీపీలో చాలా మంది పెద్దలు తమకు ఇచ్చిన పెద్ద అవకాశాలను వాడుకుని జంప్ అవుతున్నారు. మరి ఇదే జగన్ అర్ధం చేసుకోవాలి. నేను అధినేతను వరాలు ఇస్తున్నాను అని పదవులు అధికారంలో ఉన్నపుడు పంచడం కాదు అపాత్రదానం చేస్తున్నామా అని చూసుకోవాలి. ఒకటికి పది సార్లు అన్నీ ఆలోచించి ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఇక సొంత ఊరు కన్న తల్లి అని అంటారు. అలా సొంత సామాజిక వర్గాన్ని కూడా అందలం ఎక్కించడం ఈ రోజులలో తప్పు కాదు, ఆ పని చేయకపోవడం వల్ల జగన్ రెండింటికీ చెడ్డారా అన్న చర్చ సాగుతోంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com